ప్రజాశక్తి

శుక్రవారం 10 మే 2024 | 16 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ఆటోనగర్‌లో సిపిఎం, సిపిఐ నేతల ఇంటింటి ప్రచారం

పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చింది కమ్యూనిస్టులే

సిపిఐ మురళిని గెలిపించాలని నారాయణ ప్రచారం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి నగరంలో 25 కాలనీలను నిర్మించి వేలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన ఘన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకే దక్కుతుందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పేర్కొన్నారు. గురువారం ఉదయం రేణిగుంట రోడ్డు లోని కష్ణారెడ్డి నగర్ లో సిపిఐ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి మురళిని గెలిపించాలని కోరుతూ విస్తతంగా ప్రచారం చేశారు. ముందుగా కామ్రేడ్ కష్ణారెడ్డి స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఆనాడు భూ పోరాటం ద్వారా కష్ణారెడ్డి కాలనీ ఏర్పాటుచేసి వందలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేదలకు సమస్య రాగానే కనిపించే కమ్యూనిస్టు పార్టీని ఈ ఎన్నికలలో ఆదరించాలని కోరారు. కార్మిక వర్గ నేతగా ఎదిగి నేడు తిరుపతి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న మురళిని గుర్తు అయిన కంకి కొడవలి కి ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లు సానుకూలంగా స్పందించి భూ పోరాటాలను స్మరించుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కమ్యూనిస్టు పార్టీకి ఓటు వేసుకునే అవకాశం రావడం తమ అదష్టంగా భావిస్తున్నామని పేర్కొనడం

2లో

నోట్ పుచ్చుకో... ఓటు ఇచ్చుకో...!

ఆత్మీయ సమావేశాలు

గప్‌చిప్ తాయిలాలు

కవరుల్లో నగదు సర్దుబాటు

ఎన్నికల కమిషన్ ప్రేక్షకపాత్ర

ప్రచారం ప్రలోభాలు ముమ్మరం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

పోలింగ్ తేదీ సమీపిస్తోంది.. కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది.. ఇంకా ప్రచారానికి రెండు రోజులే సమయం ఉంది.. అభ్యర్థుల్లో టెన్షన్ మొదలయ్యింది. సుడిగాలి ప్రచారం జోరందుకుంది. మైకుల గోల మిన్నంటుతోంది.. రోడ్లన్నీ ఓటర్లతో సందడి సందడిగా ఉంది. ఓ వైపు జెండాలు పట్టుకుని ప్రచారానికి వచ్చేవారుంటే, మరోవైపు ఓటర్ స్లిప్పులు తీసుకుని గప్‌చిప్ తాయిలాలకు పరుగులు తీస్తున్నారు. బడా నేతలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ఓటుకు నోటు ఎంచక్కా పంపిణీ అవుతోంది. ఒక్క ఓటుకు రెండు నుంచి ఐదువేల చొప్పున విలువ పెరుగుతోంది. అన్నీ 500 నోట్లే కవరుల్లో పెట్టి, అభ్యర్థి నంబర్ చూపించే డూప్లికేట్ బ్యాలెట్‌ను ఉంచుతున్నారు. చంద్రగిరి, కుప్పం, పుంగనూరు, తిరుపతి, చిత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి నియోజకవర్గాల్లో డబ్బుతో పాటు క్వార్టర్ బాటిళ్లు, బిరియానీ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. ప్రత్యేకంగా చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి, వైసిపి అభ్యర్థులు కిలో చికెన్, క్వార్టర్ బాటిల్, 2వేల చొప్పున నగదు.. ఇంటింటికీ ఇచ్చేస్తున్నారు. యువతకు క్రికెట్ కిట్లు అందజేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో గంపగుత్తుగా ఓట్లు దండుకునేందుకు దళిత ఆలయాలకు మైక్‌సెట్లు సిద్ధం చేస్తున్నారు. యువత ఓటును ఆకర్షించేందుకు సాయంత్రం పూట నిర్వహించే ర్యాలీల్లో ఐదువేల రూపాయలు పెట్రోల్‌కు, ఐదువందలు ఖర్చులకు ఇస్తున్నారు. ఏదిఏమైనా బూర్జువా అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఉపాధి, భవన నిర్మాణాలపై ఎక్కువగా పడుతోంది. ఎక్కువమంది ఉదయం మూడు గంటలకు, సాయంత్రం మూడు గంటలు ప్రచారానికి వెళ్లేందుకే మొగ్గుచూపుతున్నారు. పట్టణాల్లోని బార్లు, స్టార్ హోటళ్లలో ధనికులకు ఆతిథ్యం ఇస్తున్నారు. ఆత్మీయ సమావేశాల పేరుతో కుల సమీకరణల మీటింగ్‌లు పెట్టి 'కుల పెద్దలకు' పెద్దమొత్తంలో డబ్బులు అందజేసి, ఆ సామాజికవర్గ ఓట్లన్నీ పడాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఓటుకు అత్యంత రేటు కలిగిన నియోజకవర్గం ఏదైనా ఉందంటే కుప్పంలో నారా చంద్రబాబునాయుడు పోటీ చేస్తున్న కుప్పంలోనే. ఓటుకు ఇరు పార్టీల వారు ఐదువేలను తడుముకోకుండా ఇచ్చేస్తుండటం గమనార్హం. పట్టపగలే గ్రామాల్లో డబ్బులు పంచుతున్నా ఎన్నికల కమిషన్ ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

ఓటు ప్రజల ఆయుధం : రామచంద్రరావు

ప్రజాశక్తి - నాయుడుపేట

ఓటు అనేది రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన ఆయుధమని, దాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోకుంటే బానిస బతుకు బతకాల్సి వస్తుందని అంబేద్కర్ ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టర్ ఇంగిలాల రామచంద్రరావు అన్నారు. గురువారం ఉదయం నాయుడుపేట అమరావతి హెూటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడు భారతదేశంలో ఉన్న రాజకీయ పరిస్థితుల గురించి ఆయన వివరిస్తూ కొన్ని కార్పొరేట్ సంస్థలు తమ అభివద్ధి కోసం ఓటర్లను పావులుగా ఉపయోగించుకుంటున్నారని, అగ్రకులాల అభివద్ధి కోసం రాజకీయాలను అడ్డం పెట్టుకుని ఓటర్లను డబ్బులతో ఆకర్షిస్తూ కొన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మేస్తున్నారని, ఇకనైనా మేల్కొని తమ ఉనికిని కాపాడుకోకపోతే ఈ అగ్రకులాల కింద బానిస బతుకులు బతకవలసిన పరిస్థితి వస్తుందని ఆయన బహుజనులను హెచ్చరించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి, టిడిపి పార్టీలు ప్రజలకు డబ్బులను ఎరగా వేసి తమ కింద బానిసలుగా మలుచుకుంటున్నారన్నారు. మోడీ ఆర్‌ఎస్‌ఎస్ చేతిలో ఒక ఆట బొమ్మల మారిపోయాడని, దేశంలో ఎక్కడ ఏ అరాచకాలు జరిగిన ఒక ప్రధానమంత్రిలా కాకుండా కనీసం ఒక మనిషిలా కూడా స్పందించకపోవడం ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన విషయమని ఆయన అన్నారు. మోడీ ప్రధాని అయ్యాక ఆయన పాలనలో అన్యమతస్తులపై, దళితులపై ఎన్ని అఘాయిత్యాలు జరిగాయో మనం కళ్లారా చూస్తున్నాం అన్నారు. బహుజనులందరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమయ్యిందన్నారు. బిఎస్‌పి తరఫున తిరుపతి ఎంపీగా పోటీ చేస్తున్న పెనుమూరు గుర్రప్ప, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డాక్టర్ తొప్పానిరమణయ్యలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఏడిపిఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూపిలి నాగరాజు, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెల గుణ పాల్గొన్నారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ వినియోగం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు సజావుగా తమ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారంతో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం పూర్తి అయిందని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికలలో భాగంగా ఎలక్షన్ విధులు కేటాయించబడిన ఉద్యోగులకు ఈ నెల 5 నుండి నేటి వరకు సంబంధిత నియోజకవర్గాల ఫెసిలిటేషన్ సెంటర్ల నందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని, అన్ని ఫెసిలిటేషన్ సెంటర్ల నందు ఉద్యోగులకు ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించడం జరిగిందని, నేటితో జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వినియోగం పూర్తి అయిందని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఇందిర సచివాలయ ఉద్యోగి

అక్కారంపల్లి పోలింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్

ప్రిసైడింగ్, సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మే13 న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు రానున్న నాలుగు రోజుల్లో చేపట్టాల్సిన విధులపై ఆర్ఓ, ఎఆర్ఓ లకు, సెక్టార్ అధికారులకు, బిఎల్వో తదితర ఎన్నికల సంబంధిత అధికారులకు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ విధులకు హాజరయ్యే పోలింగ్ పార్టీ సంక్షేమం బాధ్యతగా నిర్వహించాలని, ఎన్నికలు సజావుగా జరిగేందుకు సెక్టర్ అధికారుల, రూట్ మొబైల్ ల పాత్ర కీలకం అని, రిటర్నింగ్ అధికారులు వారి నియోజకవర్గంలో ప్రశాంతంగా ఎన్నికలు సజావుగా జరిగేలా సమన్వయంతో పక్కా ప్రణాళికతో అప్రమత్తంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్, జిల్లా ఎస్పీ కష్ణ కాంత్ పటేల్ సంబంధిత రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సాధారణ, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఈసిఐ కి నివేదిస్తుంటారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ పక్కాగా

2లో

18న ఆగస్టు నెల కోటా విడుదల : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల

ఆగస్టు మాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన టికెట్ల కోటా షెడ్యూల్‌ను టీటీడీ విడుదల చేసింది. మే 18వ తేదీన శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవాటికెట్లను ఎలక్ట్రానిక్ డిప్ కోసం మే 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చుని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ టికెట్లు పొందిన వారు మే 20 నుంచి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు జారీ అవుతాయని పేర్కొంది. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 15 నుంచి 17వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. సేవా టికెట్లను మే 21వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన ఆగస్టు నెల కోటాను మే 21న అందుబాటులోకి రానున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మే 23న విడుదల చేస్తారు. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల అవుతాయి. శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన ఆగస్టు నెల ఆన్ లైన్ కోటాను మే 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేస్తుంది. వయోవద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఆగస్టు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మే 23న విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఆగస్టు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మే 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో ఆగస్టు నెల గదుల కోటాను మే 24న టీటీడీ విడుదల చేయనుంది. మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.మే 27న తిరుమల - తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేస్తారు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. టిటిడి వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ ఓ ప్రకటనలో కోరింది..

టీటీడీ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర సంగీత, నత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను పలు రెగ్యులర్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ టీటీడీ ప్రకటన విడుదల చేసింది. మే 25వ తేదీ నుండి కళాశాలలో దరఖాస్తులు జారీ చేస్తారు. పూర్తిచేసిన దరఖాస్తులను జూన్ 12వ తేదీ వరకు స్వీకరిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చింది కమ్యూనిస్టులే

గమనార్హం. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాద్ రెడ్డి, రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వ నాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంచలయ్య, చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, నగర కార్యదర్శి టి.సుబ్రహ్మణ్యం, లక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రిసైడింగ్, సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

ఉండేలా ప్రణాళికాబద్ధంగా బాధ్యతగా అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ 46 రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని, ఎస్హెచ్ఓ లు, ఎస్డిపిఓ లు, సీనియర్ పోలీస్ అధికారులు అదనపు ఎస్పి తగినంత పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ధ్యానచంద్ర, అదితి సింగ్ పాల్గొన్నారు.

ఏజెంట్లు ఉదయం 5కల్లా రావాలి

మే 13 వ తేదీ పోలింగ్ రోజున ఉదయం 5గంటలకే అభ్యర్థులు, ఏజెంట్లు రావాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ఏజెంట్ అదే పోలింగ్ స్టేషన్ లేదా పక్కన ఉన్న పోలింగ్ స్టేషన్‌లో ఓటర్ అయి ఉండాలని తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో పోలింగ్ ఏజెంట్‌ను నియమించడంలో ఇబ్బంది ఏర్పడితే, పోలింగ్ ఏజెంట్ తప్పనిసరిగా ఎపిక్ కార్డ్ / ఎన్నికల కమిషన్ సూచించిన ఏదైనా ఇతర ప్రత్యామ్నాయ పత్రాన్ని కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ తన ఫోటోను అతికించి ఫారం-10లో ఒరిజినల్ నియామక పత్రాన్ని తీసుకురావాలి. ఏజెంట్లు పెన్ను, పేపర్, పెన్సిల్, ఆ పోలింగ్ స్టేషన్ యొక్క తాజా ఎలక్టోరల్ రోల్ కాపీని తీసుకురావాలని తెలిపారు. ఓటు వేసేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి.

'టిడిపి హయాంలోనే కాపులకు న్యాయం'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

గత ప్రభుత్వ హయాంలోనే కాపు కార్పొరేషన్ ద్వారా కాపులకు న్యాయం జరిగిందని చిత్తూరు జిల్లా కాపునాడు సంఘం అధ్యక్షులు సరిత నాగరాజు రాయల్ స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో సరిత నాగరాజు రాయల్‌తో కలిసి బండ లక్ష్మీపతి రాయల్ మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కాపు కార్పొరేషన్ ద్వారా 4300 కోట్ల రూపాయలను రైతులు పొందారన్నారు. కాపు భవనాలను నిర్మించుకున్నామన్నారు. తిరుపతిలో కాపు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని ఆ నిధులతోనే నిర్మాణ పునాదులు వేశామన్నారు. కానీ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ స్థానిక ఎమ్మెల్యే నిధులతోనే కాపు భవన నిర్మాణ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశామని చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు. ముద్రగడ పద్మనాభం ఓ ప్యాకేజీ నాయకుడని, తుని ఘటనను ఆయన వ్యక్తిగత అభివద్ధికి వాడుకున్నాడని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో గుట్టా నాగరాజు రాయల్, మురళి, విజయ్, సాయిప్రసాద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కార్పొరేటర్లను కాపాడుకుంటున్నారు: ఆర్సి మునికృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగరపాలక సంస్థ కార్పొరేటర్లకు కాపలా పెట్టి మరీ కాపాడుకోవాల్సిన పరిస్థితులు భూమన కరుణాకర్ రెడ్డికి వచ్చాయని టిడిపి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ ఎద్దేవా చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ రెడ్డి ప్రవర్తన శైలితో విసుగు చెంది ఇప్పటికే కొంతమంది కార్పొరేటర్లు కూటమి పార్టీలో చేరారన్నారు. తిరుపతి నగరపాలక సంస్థలు బిసి మహిళకు మేయర్ పదవిని కట్టబెట్టి కుర్చీకే పరిమితం చేశారని, నగరపాలక సంస్థ పరిధిలో జరిగే పనుల పరిశీలనకు అధికారులు వెంట రావాలన్నా డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి చెబితేనే వస్తామని చెప్పడం ఇందుకు నిదర్శనం అన్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి వచ్చి తిరుపతిలో అభినయ రెడ్డి గెలిస్తే తిరుమల నుండి కుక్కల దొడ్డికి రోడ్డు మార్గాన్ని నిర్మించాలని ప్రణాళికలు వేస్తున్నారని, అదే జరిగితే తిరుపతి అభివద్ధి ఆగిపోతుందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో ఏ పనులు చేస్తున్నారో కూడా కార్పొరేటర్లకు తెలియకుండా గోప్యత పాటిస్తారని, ఒక సందర్భంలో మేయర్ ఈ విషయాన్ని ప్రస్తావించారన్నారు. అన్నా అనిత యాదవ్, అన్నా సంధ్య యాదవ్ మాట్లాడుతూ కౌన్సిల్లో ఒత్తిళ్లకు తట్టుకోలేకనే బయటకు వచ్చామని, ఎన్నడూ లేనివిధంగా తిరుపతిలో గంజాయి విచ్చలవిడి వినియోగంతో యువత తమ భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే గంజాయి పూర్తిస్థాయిలో అరికట్టడానికి కషి చేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు కల్పన యాదవ్, సీకే రేవతి, వరికుంట్ల నారాయణ పాల్గొన్నారు.

'మన తిరుపతిని మనమే కాపాడుకోవాలి' అనే ప్లే కార్డులు ప్రదర్శిస్తున్న కార్పొరేటర్లు

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **N. Venkategowda S/o N.Changegowda, D.No.2-5,Thotakanuma, Village & post, V.Kota mandal, 517424.**

Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **174- PALAMANER ASSEMBLY CONSTITUENCY**

I, **N. VENKATEGOWDA** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Senior Civil Judge and PRL JMFC, KGF, Kolar Dist. Karnataka	C.C.No.334/ 2024	C.C.No.334/ 2024	Sec.138 of NI Act (Cheque Bounce) NEGOTIABLE INSTRUMENT ACT Section. 138,NI Act penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of " any debt or other liability". And the liability of the guarantor and principal debtor is co-extensive.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

N. VENKATE GOWDA, S/O N.Change Gowda, D.No. 2-5, Thotakanuma Village & Post, V.Kota Mandal, Phone Number 9980851166

తిరుపతి నగర నడిబొడ్డున వైసిపి ఎన్నికల సభ

పవన్, చంద్రబాబు దొంగల్ని పట్టుకుంటాం : భూమన

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలో దొంగలు పడ్డారని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇటీవల విమర్శించారని, చంద్రబాబు, పవన్ దొంగలను వెతకడానికి తమ 25 వేల మంది కార్యకర్తలు ఇక్కడికి వచ్చారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. తిరుపతిలో గురువారం నిర్వహించిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ పుట్టిన సంవత్సరంలోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని, విప్లవ రాజకీయాల గురించి ఇపుడు తెలిసినట్లు మాట్లాడుతున్నావని, తాను 1974లోనే విప్లవ రాజకీయాలు, ఉద్యమాలు నడిపించానని, ఎమర్జన్సీ సమయంలో రెండేళ్లు జైలుజీవితాన్ని గడిపానని అన్నారు. పవన్‌కల్యాణ్ సంస్కార హీనుడన్నారు. ఈ ఐదేళ్లలో తాము ఎక్కడైనా దౌర్జన్యం చేసినట్లు నిరూపిస్తే తన కొడుక్కి ఓటు వేయొద్దన్నారు. చిత్తూరు నుంచి ఆకు రౌడీలను, వీధి రౌడీలను వెనకేసుకుని తిరుగుతున్న జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును ఉద్దేశించి అన్నారు. 1974, డిసెంబర్ 8న తాను రాడికల్ విద్యార్థిగా రామ్‌రాజ్ థియేటర్లో బెనిఫిట్ షో వేయించానని, స్నేహితులతో కలిసి వచ్చిన చంద్రబాబు అప్పట్లోనే పక్కనోళ్ల జేబులో డబ్బులు కొట్టేసి తమ దగ్గర టిక్కెట్ కొన్నాడన్నారు. తనతో పెట్టుకుంటే చంద్రబాబును కడిగి పారేస్తానన్నారు. తిరుపతిలో దిబ్బలమీద తిరిగే కోడిపుంజుకి, ఆరణి శ్రీనివాసులుకు పెద్ద తేడా లేదన్నారు. ఈ కార్యక్రమంలో భూమన అభినయ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, వైసీపీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాపరెడ్డి, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

22ఎ నుంచి విముక్తి కలిగిస్తాం : నవీన్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి నగరంలోని పెద్దకాపు వీధి, చింతల చేను, డిభిఆర్ రోడ్డు పరిసర ప్రాంతాలలో తరతరాలుగా అనుభవిస్తున్న ఆస్తులపై హక్కు లేదని ప్రజలను పట్టిపీడిస్తున్న 22 ఏ నుంచి ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే విముక్తిని కలిగించి తమ స్థలాలపై పూర్తి హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ లు చేసుకునే అవకాశాన్ని ప్రతి ఒక్కరికి కల్పిస్తామని ఎన్‌డిఏ కూటమి తిరుపతి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ద్వారా చేయిస్తామన్నారు. తిరుపతిలో 22ఎ ను బూచిగా చూపించి నగర ప్రజలను మానసికంగా హింసించారని "తరాలు మారుతున్నా తమ తలరాతలు మారడం లేదని" తాము అనుభవిస్తున్న ఆస్తులపై తమ బిడ్డలకు సైతం రిజిస్ట్రేషన్ చేయించలేకపోతున్నామన్న బాధను అధికార పార్టీ నాయకులు ఆసరాగా తీసుకొని సొమ్ము చేసుకోవాలని కుట్రలు పన్నారన్నారు. తిరుపతిలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిచిన వెంటనే ఎటువంటి లంచాలు లేకుండా 22ఏ ను రద్దు చేయించి రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా స్థానిక ప్రజల పక్షాన అండగా నిలిచి న్యాయం చేస్తామని నవీన్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థిని గెలిపించుకుంటాం

ప్రజాశక్తి - క్యాంపస్ ఎంఆర్ పల్లి 20 డివిజన్ నందు ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం, జనసేన, బిజెపి బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోడళ్ళు ఆరణి శిరీష, ఆరణి శ్రావణి ప్రచారంలో గురువారం పాల్గొన్నారు. వారికి హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ తిరుపతిలో ఆరణి శ్రీనివాసులు గెలుపు తథ్యమని, త్వరలో తిరుపతికి ప్రశాంతమైన వాతావరణం రాబోతుందని. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు

Before The Deputy Registrar of Chits/Arbitrator, Tirupati
ARCNo.14/2023

M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati. Rep. by its Manager/Foreman ...Disputant

V/s

Mrs. M.Veena & Others ...Opponents

NOTICE TO OPPONENTS NO.5

Opp5) Mr. Sriramaneni Lokanadham Naidu, S/o S.Munirathnam Naidu, a/a 49 Years D.No.19-9-1E, Kakatiya Nagar, Old Tiruchanur Road, Tirupati, Chittoor District. Now: Tirupati District.

Please take notice that the above Dispute is posted to 25.05.2024 for your apperance before the above said Honourable District Registrar/Arbitrator Office, Tirupati at 10.30 A.M. either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Date of Hearing : 25.05.2024

K.RAMESH BABU

Advocate, Tirupati. Cell: 9440095932

దొంగ ఓటు వేస్తే శిక్ష తప్పదు: ఎయం రత్నం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతిలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి వస్తే శిక్ష తప్పదని సినీ నిర్మాత, జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులు ఎయం రత్నం హెచ్చరించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తాను తీసిన సినిమాలతో సమాజానికి మంచి సందేశాలు ఇచ్చానని, ఈ ప్రభావం ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. దొంగ ధ్రువీకరణ పత్రాలతో దొంగ ఓట్లు తయారు చేసుకుని పోలింగ్ రోజున దొంగ ఓట్లు వేయడానికి అధికార పార్టీకి సంబంధించిన వారు ప్రణాళికలు వేసుకున్నారని, ఎవరైనా పట్టుబడితే శిక్ష తప్పదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురంలో లక్ష రూపాయలు ఓటుకు ఇవ్వడానికి అధికార పార్టీ నాయకులు సిద్ధపడ్డారని, డబ్బులు ఇస్తాం ఓటు వేయొద్దు అని కొత్త పంథాను తెరపైకి తీసుకు వచ్చారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు ఐఏఎస్, పోలీసు ఉన్నతాధికారులను సైతం తమ అక్రమకాంక్షకు వినియోగించుకొని శిక్షలు అనుభవించేలా చేశారన్నారు. దొంగ ఓట్లు ఉన్నాయని ఇప్పటికే ఎన్నికల సంఘానికి తమ పార్టీ తరఫున ఫిర్యాదు చేశామని చెప్పారు. జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ బాధ్యులు కిరణ్ రాయల్, లక్ష్మీపతి,కీర్తన, ఆకేపాటీ సుభాషిని, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M BABU S/o Late Munaswamy, R/of 7-25, Venkata Puram Village, B N.R Peta Post, Chittoor Rural Mandal, Chittoor District, Andhra Pradesh.**

Name of political party: **INDIAN NATIONAL CONGRESS PARTY**

(Independent candidates should write Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY (APLA-2024)**

*Name of Constituency: **173 - PUTHALAPATTU CONSTITUENCY**

I, **M. BABU** (Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Special Mobile magistrate Ongole AP	CC No 99/2017	Trail	U/s 138 and 142
2.	11th ACMM Bangalore Karnataka	CC No 50223/2023	Trail	U/s 420,417, 437
3.	Principle civil Judge & J.M.F.C kolar Karnataka	CC No 368/2017	Trail	U/s 138 of NI ACT
4.	II ACMM Court Bangalore	CC No 242/2023	Trail	U/s 420 ,504,506 R/w section 34 of IPC

(B)Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court &date(s)of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NA	NA	NA
2.	NA	NA	NA
3.	NA	NA	NA
4.	NA	NA	NA

Sd/- M.BABU,

173- Puthalapattu Constituency

'అక్షయతృతీయ'కు ఆభరణాల కొనుగోలు జాగ్రత్త

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అక్షయ తతీయ సందర్భంగా మహిళలు బంగారు నగలు కొనుగోలు చేసేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు పి.రాజారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా "అక్షయ తతీయ "రోజున మహిళలు బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తూ ఈరోజు పవిత్రమైనదిగా, శుభకరమైనదిగా ,భావిస్తారన్నారు. అక్షయతృతీయ విశిష్టత అనేది పురాణాల్లో ఏమీ లేదని, ఇది కేవలం బంగారు వ్యాపారస్తులు చేస్తున్న జిమ్మిక్స్ అన్నారు. డిస్కౌంట్ సేల్స్ ,గిఫ్ట్స్ ,స్పెషల్ ఆఫర్స్, లక్కీ కూపన్సు లాంటి ఆకర్షణీయమైన ప్రకటనలతో మహిళలని ఆకర్షిస్తుంటారు. ఏది ఏమైనా బంగారు కొనుగోలు చేస్తుంటారు కాబట్టి కొనుగోలు చేసే ముందు మెలుకువతో కొనుగోలు చేస్తే నష్టపోకుండా ఉండేందుకు కొన్ని విషయాలు గమనించుకోవాలి. హాల్‌మార్క్ గుర్తు ఉన్న ఆభరణాలనే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. బిఐఎస్ కేర్ యాప్ డౌన్లోడ్ చేసుకుని మరిన్ని వివరాలు పొందవచ్చని తెలిపారు.

జగన్‌ను విదేశీ పర్యటనకు అనుమతివ్వొద్దు: శంకర్ నారాయణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో అరాచక ఘట్టాలు జరగడానికి మూల కారుకులైన సీఎం జగన్ సిబిఐ కోర్టును విదేశీ పర్యటనకు అనుమతి కావాలని లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారని, రాష్ట్ర పరిపాలన వ్యవస్థ విచ్ఛిన్నం కావడానికి, అరాచక ఘట్టాలకు కారణమైన సీఎం జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వవద్దని సిబిఐ న్యాయస్థానానికి తిరుపతి టిడిపి పట్టణ అధ్యక్షుడు వట్టికుంట శంకర్ నారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో రాజకీయ అరంగేట్రం చేసిన భూమన అభినయ రెడ్డికి ఇంత స్వల్ప కాలంలో కోట్ల రూపాయల ఆస్తులు ఏ వ్యాపారం చేసే సంపాదించాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బాలకష్ణారెడ్డి, చిన్నారాయల్, రెడ్డప్పనాయుడు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కూటమితోనే: సింధుజ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులకు సముచిత న్యాయం జరగాలన్నా, సంక్షేమ ఫలాలు అందాలన్నా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని టిఎన్టిఎసి జోన్-4 బాధ్యులు ఆంబూరు సింధుజ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్మికుల సంక్షేమాన్ని కోరుకునేది కూటమి ప్రభుత్వమే అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అక్రమాలు, ఇసుక దోపిడి, భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసారన్నారు. కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఎన్టియుసి నాయకులు రెడ్డప్ప నాయుడు, మహేష్, ఆముదాల తులసీదాస్ పాల్గొన్నారు.

కుల సమస్యలు పక్కకు నెట్టి ప్రచారమా?: రెడ్డి శేఖర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

దక్షిణాదిలో రాయల్స్ పీపుల్ ఫ్రంట్ రాజకీయాలు కతీతంగా కులాభివద్ధికి పాటుపడుతోందని, కొందరు కుల సమస్యలను పక్కకు నెట్టి రాజకీయ పార్టీల అభ్యర్థులు గెలుపు కోసం ప్రచారం చేయడం హేయమైనదని రాయల్స్ పీపుల్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కాపు, బలిజ, ఒంటరి, తెలగకు సంబంధించిన జనాభా 34 శాతం మంది ఉన్నారన్నారు. కులాభివద్ధికి పాటుపడాలని నాయకులకు సూచించారు. విలేకరుల సమావేశంలో సాయి ప్రకాష్, సావిత్రమ్మ, నరసింహులు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మోడీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే

సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి

'మోడీ, చంద్రబాబు, జగన్ ముగ్గురూ దొంగలే'నని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. తిరుపతి నగరం బైరాగపట్టెడలోని గంధమనేని శివయ్య భవన్ లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు దేశానికి చాలా కీలకమైనవన్నారు. దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉందన్నారు. ఎంతో మంది మేధావులతో కలసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడానికి బీజేపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించాలే తప్ప... దానిని మార్చడానికి ప్రయత్నించకూడదని నారాయణ హితవు పలికారు. భారతదేశం లౌకిక రాజ్యమని... దీనిని మతాల పేరుతో విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఇండియా కూటమి గెలిస్తే ముస్లింలు హిందువుల ఇళ్లకు వెళ్లి మంగళసూత్రాలు తెంచుతారంటూ నరేంద్రమోదీ ప్రచారం చేయడం మతాల మధ్య విద్వేషం పెంచడమేనన్నారు. రాజ్యాగాన్ని కాపాడాల్సిన ప్రధానమంత్రే రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకంగా మాట్లాడటం బాధాకరమన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేయడానికి బీజేపీ కుట్ర పన్నుతోందన్నారు. ఇప్పటి వరకు ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమికి 150సీట్లు కూడా రావన్నారు. ఇండియా కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిరుపతిలో సీపీఐ అభ్యర్థి మురళిని ఎమ్మెల్యేగా... కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్ ను ఎంపీగా గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గంగమ్మ జాతరలో బూతు పురాణాలలో గంగమ్మను సాగనంపినట్లు మంత్రి రోజాను ప్రజలు సాగనంపుతారన్నారు. మంత్రి రోజా ప్రధాన అనుచర వర్గం అంతా రోజాను విడిచి వెళ్లారన్నారు. నగరిలో మంత్రి రోజా ఏకాకి అయిందని నారాయణ చెప్పారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఇండియా కూటమికి ప్రజలందరూ అండగా నిలవాలని నారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, తిరుపతి నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని పవన్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలి

చిరంజీవి అభిమానులతో ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతిలో జనసేన జెండా ఎగురవేయడంలో చిరంజీవి అభిమానుల పాత్ర కీలకమని తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిరంజీవి గెలిచిన తిరుపతిలో పవన్ కళ్యాణ్ ప్రతినిధిగా పోటీచేస్తున్న తనను గెలిపించాలని ఆయన కోరారు. గురువారం ఉదయం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో మెగా అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అభిమానులు తిరుపతిలో తనను గెలిపించి పవన్ కళ్యాణ్ కు గిఫ్ట్ ఇవ్వాలని కోరారు. మెగా కుటుంబంతో తన అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. ఐదేళ్ళుగా భూమున కుటుంబం తిరుపతి ప్రజలను అన్ని విధాలా దోచుకుందని ఆయన విమర్శించారు. తిరుపతిలో భూమన కుటుంబం అరాచకానికి ముగింపు పలికేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు ఆయన చెప్పారు. దొంగ ఓట్లను అడ్డుకోవడంలో చిరంజీవి అభిమానులు ముందుండాలని ఆయన కోరారు. రవణం స్వామి నాయుడు మాట్లాడుతూ ఆరణి శ్రీనివాసులు ప్రజారాజ్యంలో గెలిచి ఓడారని ఈ ఎన్నికల్లో ఆ పొరబాటు జరగకుండా చిరంజీవి అభిమానులందురూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ దౌర్జన్యంతో తన కొడుకును గెలిపించుకునేందుకు భూమన కరుణాకర్ రెడ్డి చూస్తున్నాడని అన్నారు. మెగాస్టార్ అభిమానులు పోలింగ్ వరకు అప్రమత్తంగా ఉండి వైఎస్సార్ కుయుక్తులను అడ్డుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు పులుగోరు మురళీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, ఏఎం రత్నం, చిత్తూరు జిల్లా చిరంజీవి ఫ్యాన్ అసోషియేషన్ అధ్యక్షులు పూల ప్రభాకర్,

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

R. Raja, S/o Late Ramamurthy, 2-103, Ananthapuram (V), B.N.R.Peta (P), Chittoor Rural mandal
INC, General Assembly Election 2024 AP, 173- Puthalapattu Constituency

1. I R.Raja , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Katpadi Court, Tamilnadu	Fir No 107/24	Trail	U/d 379, 430 IPC

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NA	NA	NA

Sd/- R. Raja,
173-Puthalapattu Constituency

కూటమి విజయంతోనే పేద వర్గాలకు మేలు: నెలవల



ఎన్నికల ప్రచారంలో నెలవల

ప్రజాశక్తి-దొరవారిసత్రం: కూటమి అధికారం చేపడితేనే పేద వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని టీడీపీ సూళూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రమణ్యం స్పష్టం చేశారు. గురువారం మండలంలోని నెలబల్లి గ్రామంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనుజకరయ్య, మాజీ సర్పంచ్ తిరునామల్లి జాన్ రమేష్, యువ నాయకులు రాయపాటి రాజేంద్రప్రసాద్, తిరునామల్లి ముత్యాలబాబు, ఎన్.భాస్కర్ రెడ్డి, పి.భాస్కర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు ఓరింగు ఈశ్వరయ్య, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. సైకిల్ గుర్తుకు ఓటేసి నెలవల విజయశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం ఓ మహిళ నాయకురాలు నాయకత్వం రాబోతుందని, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు పాలన రాబోతోందని తెలిపారు. నెలబల్లి గ్రామంలో టీడీపీ నాయకుల ఐక్యతే విజయానికి చిహ్నం అన్నారు. ఒక్క అవకాశం ఇచ్చిన నాయకుడికి తగిన గుణపాఠం చెప్పేరోజులు ఆసన్నమయ్యాయని అందరం సమిష్టికా మన మహిళా నాయకురాలికి ఓట్లు వేసి గెలిపించుకోవాలని కోరారు. అంతే కాకుండా ప్రజలకి టీడీపీ పాలన వస్తే అందించే సూపర్ సిక్స్ అభివృద్ధి పథకాల గురించి తెలియజేస్తూ కరపత్రాలు ద్వారా అవగాహన కలిగించారు. కార్యక్రమంలో నాయకులు ముని రామయ్య, నీలకంఠం రాజు, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వండి: సుబ్రహ్మణ్యం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సుబ్రమణ్యం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ప్రజల పట్ల విశ్వాసం కలిగిన వ్యక్తి అందరికీ అందుబాటులో ఉండి సేవ చేసే పులివర్తి నానికి చంద్రగిరి ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి పంచాయతీ సూరినేనివారిపల్లి నాయి బ్రాహ్మణ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయి బ్రాహ్మణ నాయకుడు కృష్ణయ్య, బీసీ నాయకులు కనకరాజు, టిజె ప్రవీణ్ కుమార్, రంజిత్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాకాల టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పాలన మొట్టమొదట మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలను గుర్తించి వారికి రిజర్వేషన్‌లు ప్రవేశపెట్టారని, బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకు బియ్యం, పేదలకు దుస్తులు, 50 రూపాయలకే రైతులకు కరెంట్ చార్జీ ఉండే విధంగా అభివృద్ధి చేశారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలకు మహిళలకు 33శాతం రిజర్వేషన్ తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ అంటే ఎంతో అభివృద్ధి చేస్తారని ఆశతో అత్యధిక సీట్లు వచ్చేలాగా ప్రజలు గెలిపించారన్నారు. ఈ ఐదేళ్ల పరిపాలన కాలంలో ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందిందో ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, నారా చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు కనకరాజు, టిజె ప్రవీణ్ కుమార్, రంజిత్, నాయి బ్రాహ్మణ నాయకుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటేయండి: డీఎస్పీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఓటర్లందరూ నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం పెళ్లకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 13న సోమవారం జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకూడదని స్పష్టం చేశారు. సీఐ జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

నేదురుమల్లికి ఘన నివాళి

ప్రజాశక్తి-వెంకటగిరి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి చిత్రపటానికి సతీమణి రాజ్యలక్ష్మమ్మ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్‌కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎస్‌వోఎస్‌లో లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: మండలంలోని ఎస్ఓఎస్ఎఫ్ఎస్పి వారి ఆధ్వర్యంలో లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల నుంచి దాదాపు 100మంది విద్యార్థులు హాజరైయ్యారు. ముఖ్య అతిథిగా, వక్తగా సైకాలజిస్ట్ ఇంపాక్ట్ ట్రైనర్, లైఫ్ స్కిల్ ఎడ్యుకేటర్ డాక్టర్ గుండ్లపల్లి మురళి పిల్లలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన పర్సనాలిటీ డెవలప్మెంట్ పైన అవగాహన కార్యక్రమంలో ముఖ్య వక్తగా ప్రసంగించడం జరిగింది. జీవన నైపుణ్యాల గురించి, లక్ష్యం ఏ విధంగా ఏర్పరచుకోవాలి అనే అంశాల మీద చర్చించడం జరిగింది. కార్యక్రమంలో ఎఫ్ఎస్పి లోకేష్, ఇన్‌ఛార్జ్ సత్యనారాయణ, స్టాఫ్ జీనత్, మునిరత్నం, ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళా వర్సిటీలో వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి బయో టెక్నాలజీ హెడ్ ప్రొఫెసర్ పి. జోష్న, టిఓసిఐసి కోఆర్డినేటర్ డాక్టర్ డి.సుజాత అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫార్మా సెటికల్ టెక్నాలజీ కో కో ఆర్డినేటర్‌గా సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ పుత్తూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో "నూతన ఆవిష్కరణకి ప్రతిపాదనలు, అవకాశాల" పై వర్క్ షాప్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించారు. డాక్టర్ అనిల్ కుమార్, సైంటిస్ట్–డి డిఎస్ఐఆర్ మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఆలోచనలు ఉపయోగకరంగా ఉంటే విద్యా అర్హతతో పని లేకుండా తాము ప్రోత్సహిస్తామని తెలిపారు. వీరు దశల వారీగా ఏయే దశలలో ఎంత బడ్జెట్ కేటాయిస్తారు కూడా వివరించారు. తదుపరి ప్రొఫెసర్ పి.జోష్న మాట్లాడుతూ వివిధ శాఖలలో నూతన విజేతలుగా ఉన్న వారిని సోదాహరణగా వివరించారు. అనంతరం డాక్టర్ కె.అశోక్ రాజు చైర్మన్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ మాట్లాడుతూ మహిళా విశ్వవిద్యాలయంలోని టిఓసిఐసి విద్యార్థులకు సిబ్బందికి ఎవరికైనా ప్రతిపాదనలు పంపించడానికి చాలా ప్రోత్సాహకరంగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, జనార్ధన్ రాజు, డాక్టర్ సుగుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate: **K. KRUPA LAKSHMI, W/o. A.V. ANIL KUMAR**
Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "independent" here)
Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
*Name of constituency : **171 - GANGADHAR NELLORE (SC) CONSTITUENCY**
I, **K. KRUPA LAKSHMI** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Junior Civil Judge Court, Puttur	FIR No.41/ 2024, Karvetinagaram Police Station, Chittoor	Trail	Ss.341, 290,188, R/W 34 of IPC penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of " any debt or other liability". And the liability of the guarantor and principal debtor is co-extensive.

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
NOT APPLICABLE			

K. KRUPA LAKSHMI,
171 - GANGADHAR NELLORE (SC) CONSTITUENCY

బైండోవర్ ఆదేశాలను

ఉల్లంఘించిన ఇద్దరికి జరిమానా

ప్రజాశక్తి-శాంతిపురం:

బైండ్ ఓవర్ ఆదేశాలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులకు మండల మేజిస్ట్రేట్ జరిమానా విధించినట్లు రాలబుదుగురు ఎస్ఐ సుమన్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా శాంతిభద్రతల సమస్యలు రాకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ట్రబుల్ మాంగర్స్‌ను శాంతిపురం మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్ వారి ముందు హాజరు పరిచి ఒక సంవత్సరం కాలం పాటు వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనల్లో పాల్గొనకుండా ముందస్తుగా వారిని బైండ్ ఓవర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 20న శివరాంపురం గ్రామానికి చెందిన గణేష్, హరీష్‌లు ఒకరినొకరు పట్టుకొని శాంతిభద్రతలకు విగాథం కల్పించడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కుప్పం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి.శ్రీనాథ్ ఆదేశాలపై కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్ రెడ్డి సూచనలతో గణేష్, హరీష్ లపై చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మెజిస్ట్రేట్ వీరిద్దరికీ ఒక్కొక్కరికి రూ.పదివేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

పలు పోలింగ్ కేంద్రాలలో

వెబ్ కెమెరాల ఏర్పాటు

వెబ్ కెమెరాలను అమరుస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-సోమల:

ఈ నెల 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి అధికారులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పుంగనూరు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అందులో భాగంగా గురువారం అధికారులు పోలింగ్ కేంద్రం వెలుపల వెబ్ కెమెరాలను అమర్చారు. కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ఇద్దరు నిపుణులు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని బయట ఓటర్ల గుర్తింపు కోసం ఒక కెమెరా లోపల పోలింగ్ సరళి రికార్డు అయ్యేందుకు ఒక కెమెరా అమర్చారు. మండల కేంద్రంలోని 146, 147 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలను అమరుస్తుండగా బిఎల్వోలు పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు.

30లోపు పరీక్ష

ఫీజు చెల్లించాలి: నరసింహులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ ద్వితీయ, తృతీయ విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష ఫీజును విద్యార్థులు ఈ నెల 30లోపు చెల్లించాలని కళాశాల కోఆర్డినేటర్ నరసింహులు తెలిపారు. వివరాలకు 9515401088, 7382929641 నెంబర్‌లకు సంప్రదించాలన్నారు.

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **Venkatamaniprasad Pullivarthi, 1-41, Pulivarthivari Palli Village, Nendragunta Post, Pakala Mandal, Tirupati □ 517 112**
Name of political party : **Telugu Desam Party**
Name of Election : **General Elections - 2024 (Apla) -2024**
Name of Constituency : **166 - Chandragiri**

I, **Venkatamaniprasad Pullivarthi** S/o Late Nagaraja Naidu (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal Cases

Sl. No	Name of the Court	Case No and Dated	Status of the Case(s)	Section(s) of the acts concerned and brief description of offence
1	Not Applicable	FIR No. 453/2021 dated 13.07.2021 of Chittoor 1 Town UPS	Crime Stage	151 CrPC – House Arrest
2	CC No 247/ 2022 on the file of IV Addl JFMC, Chittoor	FIR No. 485/2021 dated 16.08.2021 of Chittoor 1 Town UPS	Summons to Accused	341, 283, 269,270,143 R/w 149 IPC,Sec 3 PDPPA Act – unlawful assembly, Mischief causing damages to public property
3	CC No 252/ 2022 on the file of IV Addl JFMC, Chittoor	FIR No. 544/2021 dated 20.11.2021 of Chittoor 1 Town UPS	Summons to Accused	341, 283,269,270,143, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object
4	Not Applicable	FIR No. 334/2022 dated 24.09.2022 of Chittoor 2 Town UPS	Under Investigation	143,341,353 R/w 149 IPC- Assault or Criminal force to deter public servant from discharge of his duty, Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object
5	Not Applicable	FIR No. 16/2023 dated 03.02.2023 of Bangarupalem UPS	Under Investigation	353,290,188,341 R/w 34 IPC - Punishment of Public Nuisance in cases not otherwise provided for, Act done by several persons in furtherance of common intention.
6	Not Applicable	FIR No. 07/2023 dated 08.02.2023 of Narasinga rayanipet (NR Peta)	Under Investigation	188,341,290 R/w 34 IPC - Punishment of Public Nuisance in cases not otherwise provided for, Act done by several persons in furtherance of common intention.
7	PRC No 56/ 2023 on the file of II Addl JFMC:: Chittoor	FIR No. 166/2022 date 04.08.2022 of Puthalapattu UPS	Summons to Accused	307,427,341,143,147,148 R/w 149 IPC - Attempt to Murder
8	Not Applicable	FIR No. 324/2021 dated 08.11.2021 of Kuppam Urban	Under Investigation	143,147,353,427 R/w 149 IPC Sec 3 PDPPA –ACT - unlawful assembly , Mischief causing damages to public property
9	Not Applicable	FIR No. 161/2021 dated 14.11.2021 of Gudipalli	Under Investigation	143,353 R/w 149 IPC - Assault or Criminal force to deter public servant from discharge of his duty, Punishment of Wrongful Restraint, unlawful assembly, every member of unlawful assembly guilty of offence committed prosecution of the common object
10	Not Applicable	FIR No. 79/2023 dated 08.08.2023 of Mudiveedu	Under Investigation	20B,147,148,153,307,115,109,323 , 324,506 R/w 149 IPC – Attempt to Murder
11	CC No 556/2021 in the file of V Addl JFMC:: Tirupati	FIR No. 11/2020 dated 21.01.2020 of Tiruchanur	Furnishing copies to Accused	143, 341, 188 R/w 149 IPC- Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
12	Not Applicable	FIR No. 673/2021 dated 13.12.2021 of Tiruchanur	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly
13	Not Applicable	FIR No. 674/2021 dated 13.12.2021 of Tiruchanur	Under Investigation	143, 188, 341, 269, 270, 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly
14	Not Applicable	FIR No. 501/2022 dated 17.10.2022	Under Investigation	341, 188 R/w 149 Punishment of Wrongful Restraint, Disobedience to order duly promulgated by public servant

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్ఠికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి దాతగా వి.కే.షోరూం అధినేత మల్లికార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్లు షరీనా, రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు తమ ఆసుపత్రిలో గత పది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. జే.వి.వి. వారు ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను పోగొడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. పేదవారికి, వికలాంగులకు అన్ని విధాల సహాయం చేస్తున్న జే.వి.వి సభ్యులందరికీ తమ ఆసుపత్రి సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జె.వి.వి అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచు నారాయణ, రామ మోహన్, సుబ్బారావు, గుర్రం విజయ్ బాబు, ప్రభాకర్, కటకం శ్రీనివాసులు, మాముడూరు రాధయ్య, శ్రీనివాస్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-దొరవారిసత్రం: గర్భవతులు తప్పని సరిగా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ చైతన్య సూచించారు. గురువారం దొరవారిసత్రం పీహెచ్‌సీలులో నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమంలో భాగంగా గర్భవతులను పరీక్షించి పలు ఆరోగ్య సలహాలు ఇచ్చారు. ప్రతి గర్భిణీ రెండు టిటి ఇంజక్షన్లు, క్రమంగా ఐరన్, క్యాల్షియం మాత్రలు వాడాలన్నారు. బిడ్డ పెరుగుదల, కదలికలు వంటివి తెలుసుకోవడానికి నెలలో ఓ పర్యాయం వైద్యుని సంప్రదించాలన్నారు. గర్భవతులకు ఇచ్చిన ఎంసిపి కార్డులలో అన్ని వివరాలు పొందుపరిచారా లేదా అనే దానిపై పరిశీలించారు. అదే విధంగా రక్తహీనతకు గురైన గర్భవతులు ప్రాథమిక కేంద్రానికి వచ్చే ఐరన్ సుక్రోస్ సెలైన్ ద్వారా ఎక్కించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హాజరైన గర్భవతులను పరీక్షించి పలు రకాల రక్త పరీక్షలు, బిపి, షుగర్ స్థాయిలను పరీక్షించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పీహెచ్ఎన్ పద్మావతి, హెచ్ వి మైథిలి, ఏఎన్ఎంలు హాజరయ్యారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: రూరల్ మండలం కృష్ణసముద్రం గ్రామానికి చెందిన మేస్త్రి ఎస్ సురేష్ ఆధ్వర్యంలో పుత్తూరు టౌన్, పుత్తూరు మండలం పరిధిలోని పలువురు వైసీపీలో చేరారు. గురువారం మంత్రి ఆర్‌కే రోజా సమక్షంలో వైసీపీ కండువాలు కప్పుకొన్నారు. పార్టీలో చేరిన వారిలో కోటి, మణికంఠ, చిన్నరాజ్, మునికృష్ణ, శేఖర్, మునిరాజ్, దేవరాజ్, రామరాజ్, ప్రతాప్, జగదీష్, వెంకటేష్, సురేష్, కరుణ, ఢిల్లీ, సరసమ్మ, రంభ, శంకరయ్య, అముద తదితరులు ఉన్నారు. తనను నమ్మి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని మంత్రి రోజా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్, సురేష్, అమాసమ్మ, రాజా, వెంకటేష్, నాగరాజ్, అనురాధ, రంగమ్మ పలువురు పాల్గొన్నారు.

		of Tiruchanur		
15	Not Applicable	FIR No. 276/2023 dated 09.09.2023 of Tiruchanur	Crime Stage	151 CrPC – House Arrest
16	Not Applicable	FIR No. 504/2020 dated 20.09.2020 of Alipiri	Under Investigation	Sec 341, 188 R/w 149 IPC- Punishment of Wrongful Restraint, Disobedience to order duly promulgated by public servant
17	Not Applicable	FIR No. 1019/2021 dated 13.12.2021 of Alipiri	Under Investigation	143, 188, 341, 269, 270, 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
18	Not Applicable	FIR No. 52/2021 dated 15.02.2021 of Tirupati Rural	Under Investigation	341, 188, 143, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
19	CC No. 137/ 2020 on the file of JFCM: : Puttur	FIR No. 81/2019 dated 17.05.2019 of RC Puram	Tail Continuous	188,147,148,353,R/w149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
20	CC No 2440/ 2020 on the file of Principal JFMC:: Tirupati	FIR No. 65/2021 dated 17.02.2021 of Chandragiri	Summons to Accused	188, 341, 353, 506 R/w149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
21	CC No 90/ 2019 in the file of Junior FMC:: Pakala	FIR No. 50/2019 dated 14.04.2019 of Pakala	Examination	341,506,323 R/w 34 IPC - Punishment of Wrongful Restraint, voluntarily causing threat and criminal intimidation
22	CC No 84/ 2019 in the file of Junior FMC:: Pakala	FIR No. 69/2019 dated 19.05.2019 of Pakala	Under Investigation	341, 323, 506 IPC - Punishment of Wrongful Restraint, voluntarily causing threat and criminal intimidation
23	Not Applicable	FIR No. 373/2021 dated 08.12.2021 of Srikalahasthi 1 Town	Under Investigation	341, 269, 270, 283, R/w 34 IPC Punishment of Wrongful Restraint, unlawful assembly
24	Not Applicable	FIR No. 339/2021 dated 07.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
25	Not Applicable	FIR No. 340/2022 dated 07.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
26	Not Applicable	FIR No. 341/2022 dated 07.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
27	Not Applicable	FIR No. 342/2021 dated 08.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
28	Not Applicable	FIR No. 343/2021 dated 08.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
29	Not Applicable	FIR No. 349/2021 dated 11.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
30	Not Applicable	FIR No. 350/2022 dated 11.12.2021 of Yerpedu	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant
31	Not Applicable	FIR No. 431/2021 dated 12.12.2021 of Renigunta	Under Investigation	143, 188, 341, 269, 270 271, R/w 149 IPC - Punishment of Wrongful Restraint, unlawful assembly, Disobedience to order duly promulgated by public servant

(B) Details about cases of conviction for criminal offences

Sl.no.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- Venkatamaniprasad Pullivarthi, 166 – Chandragiri Assembly Constituency

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శుక్రవారం 10
మే 2024

సార్వత్రిక రణభేరి

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- ఎన్నికల పరిశీలకులు కైలాస్ వాంఖడే
- ఆర్సీపురంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన
- పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-రామచంద్రాపురం: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని చంద్రగిరి నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ కైలాస్ వాంఖడే అధికారులను ఆదేశించారు. గురువారం చంద్రగిరి నియోజకవర్గంలోని రామచంద్రాపురం మండలంలో సమసాత్మక పోలింగ్ కేంద్రాలైన ఎంఆర్ కంపల్లి, సికేపల్లి, కుప్పం బాదూరు, కొత్త కండ్రిగ పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేశారా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజున గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల రోజున గ్రామాలలో వివాదాలు సృష్టించే వ్యక్తులను (ట్రబుల్ మాంగర్స్) పోలీసులు ముందే గుర్తించి అదుపులో తీసుకోవాలన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 395 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ సాగించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వైసీపీ గుర్తైనా సీలింగ్ ఫ్యాన్‌ను తొలగించాలని కొంతమంది గ్రామస్తులు పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ రోజున ఎన్నికల సిబ్బంది పార్టీల ఏజెంట్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి తర్వాత పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అధికారులకు సూచించారు. మండలంలోని అనుపల్లి, కొత్త వేప కుప్పం, గోకులాపురం, గంగిరెడ్డిపల్లి, పివిపురం, సి రామాపురం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలకు పోలీస్ బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ ఉషారాణి, ఎస్సై చిరంజీవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమ్మ, రెవెన్యూ సిబ్బంది, ప్రసాద్, చిరంజీవి, బాబు ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే వన్నెకుల క్షత్రియుల సంక్షేమం

- చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: తెలుగుదేశం పార్టీతోనే వన్నెకుల క్షత్రియుల సంక్షేమం సాధ్యమవుతుందని ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. మాజీ కేంద్ర మంత్రి అంబుమని రామదాసు నేతృత్వంలో గురువారం కుప్పం టిడిపి కార్యాలయం ప్రాంగణంలో జరిగిన వన్నెకుల క్షత్రియుల ఆత్మీయ సమావేశానికి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్న వన్నె కులక్షత్రియులు అంతా టీడీపీతోనే ఉన్నారని చెప్పారు. కుప్పం నియోజకవర్గంలో ఏకతాటిపై ఉన్న వన్నెకుల క్షత్రియులను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంకా వెనుకబాటు చూస్తున్నామని, ఈ సామాజిక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదుకున్నారని దగ్గుమళ్ళ గుర్తు చేశారు. అప్పటి టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటినీ జగన్ సర్కార్ రద్దు చేసి తీరనీ ద్రోహం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో మరింత విద్యావంతులు పెరగాలనీ, ఇందుకు కావలసిన సహకారాన్ని తామందిస్తామన్నారు. చట్టసభల్లో వన్నెకుల క్షత్రియుల సమస్యలకు సంబంధించిన వాణిని వినిపిస్తానన్నారు. తాను ఎంపీగా గెలిస్తే.. అన్నికులాల గొంతుకనై పార్లమెంటులో పోరాడతానని తెలిపారు. చంద్రబాబు లాంటి గొప్ప వ్యక్తి కుప్పం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండటం ఈ నియోజకవర్గం ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ పెట్టిన ఇబ్బందులతో ప్రజలు విసిగిపోయారని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల సత్తా ఏమిటో ఓటుతో చూపించేందుకు సిద్ధంగా ఉన్నారని దగ్గుమళ్ళ చెప్పారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, రిటైర్డ్ ఎస్పీ స్వామి, నియోజకవర్గ ఇంచార్జ్ పీస్ మునిరత్నం, విస్తరణ కమిటీ కన్వీనర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, వన్నెకుల రాష్ట్ర సాధికార సమితి అధ్యక్షుడు రాజు, నియోజకవర్గ వన్నెకుల అధ్యక్షుడు, రుద్రప్ప, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, నియోజకవర్గ వన్నెకుల నాయకులు పాల్గొన్నారు.

ఆదరించి గెలిపించండి: ఆదిమూలం

ఎన్నికల ప్రచారంలో కోనేటి ఆదిమూలం

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ప్రజలందరూ ఆదరించి తనను మరో సారి సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం ఆయన నారాయణవనం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆదిమూలం మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన కోరారు. నిరంతరం అందుబాటులో ఉండే తనను మళ్ళీ ఎమ్మెల్యేగా సత్యవేడు ఓటర్లు గెలిపిస్తే ఆదర్శనీయమైన నియోజకవర్గంగా సత్యవేడును తీర్చిదిద్దడం జరుగుతుందని హామీ ఇచ్చారు. వైసీపీని బలపరిస్తే దోపిడీ కార్యక్రమాలు జోరు అందుకుంటుందని విషయాన్ని కూడా ఓటరు గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి తప్పకుండా అన్యాయం జరుగుతుందన్నారు.

నెల్లూరు సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి మూలం రమేష్ గెలుపు కోసం అభ్యర్థితో పాటు ప్రచార రథం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

టీడీపీ ప్రచారంలో నందమూరి రామకృష్ణ

ప్రజాశక్తి-తవణంపల్లి: చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో నెంబర్ వన్ ఐతే జగన్ పాలన రాష్ట్రం అరాచకంలో నెంబర్ వన్‌గా మారిందని నందమూరి తారకరామారావు తనయుడు నందమూరి రామకృష్ణ అన్నారు. గురువారం తవణంపల్లె మండలం, అరగొండ గ్రామంలో పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ తరపున ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొండ్రాజుకాలువ గ్రామం నుండి అరగొండ వరకూ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన తర్వాత రోడ్డు షోగా అరగొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచారంలో అరగొండ గ్రామానికి చెందిన ఆదిరెడ్డి మునీశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి రంజిత్ రెడ్డి, విజయ్ యాదవ్ వారి కుటుంబాలు నందమూరి రామకృష్ణ, మురళిమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

బలహీన వర్గాలకు అండగా ఉంటాం: మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బడుగు బలహీన వర్గాలకు అండగా ఎల్లప్పుడూ ఉంటామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలో మహేష్ కల్యాణ సదన్‌లో గురువారం నిర్వహించిన జంగం దేవర, దేవాంగుల, కైకాల, బెస్త కులస్తుల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నామినేటెడ్ పదవులలో కైకాల కులస్తులకు, జంగమ్మ దేవరలకు మొదటిసారిగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించానని తెలిపారు. బెస్త దేవాంగుల కులస్తులకు ఈసారి రాబోయే ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమిస్తానని హామీ ఇచ్చారు. పిల్లల చదువులు, ఉద్యోగాలు, వైద్యానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పులి రామచంద్రయ్య, సుధా, ఈశ్వరయ్య, రమేష్, పులి మోహన్ రావు, బండారు రవి, చలము, పోతులూరు, పులిరాజా, చెల్ల చంద్రశేఖర్, పులి హేమ, గుంటూరు రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం అందింది: నూకతోటి రాజేష్

ఎన్నికల ప్రచారంలో నూకతోటి రాజేష్

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాయని వైసీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. గురువారం నారాయణవనం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దివాకర్ రెడ్డి, నాయకులు సొరకాయలు, అన్నాదొరై, శారద గణేష్, సాయి రవి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే వైసీపీ కుట్రలు: మురళిమోహన్

కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళిమోహన్

ప్రజాశక్తి-ఐరాల: ఓటమి భయంతో వైసీపీ కుట్రలు చేస్తోందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి టీడీపీ పూతల పట్టు ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి మురళి మోహన్ పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని మండలం కాణిపాకం క్రాస్‌వద్ద నారాయణాద్రి కళ్యాణ మండపంలో జరిగిన 'జనసేన జనగర్జన' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మురళిమోహన్ జనసైనికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ఓటమి భయంతో వైసీపి కుట్రలు, కుతంత్రాలు చేసి గెలిచేందుకు కుయుక్తులు పొందుతుందని చెప్పారు. వైసీపి దుర్మార్గపు పాలనతో విసిగి పోయిన ప్రజలు వైసీపికి బాయ్ బాయ్ చెప్పేందుకు సిద్ధం అయ్యారన్నారు. కుట్రలు చేసి ఎలాగైన గెలవాలని వైసీపి చేస్తున్న ప్రయత్నాలను కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో అడ్డుకోవాలని కోరారు. పూతలపట్టు గెలుపు కోసం జనసైనికులు కృషి చేయాలని మురళిమోహన్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి ప్రసాద్, బిజేపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, నాయకులు గాలి దిలీప్ కుమార్, ఎన్ఆర్ఐ వివేక్, శివ ప్రసాద్, రాజశేఖర్ అలియాస్ శివ, కుమార్, పురుషోత్తం, మనోహర్, బాల సుబ్రమణ్యం పలువురు పాల్గొన్నారు.

బీసీలకు వెన్నుదన్నుగా ఉంటాం: అమరనాథ్‌రెడ్డి

- వీకోటలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి-వికోట: మండల కేంద్రమైన వి కోటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన భారీ ర్యాలీతో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా స్థానిక వైయస్ఆర్ కూడలి నుంచి నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పలమనేరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు ర్యాలీలో పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపారు. ఈ సందర్భంగా అమర్నాథరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. నియోజకవర్గ అభివృద్ధి తన బాధ్యతని ఎన్నికలలో తమను ఆదరించి గెలిపిస్తే అన్ని మండలాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు మొదటి నుండి వెన్నుదన్నుగా నిలిచారని అందుకే వారి అభ్యున్నతికి టీడీపీ కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి గతంలో విశేషంగా కృషి చేసిందని మరోసారి పార్టీని ఆదరించి మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. పలమనేరు నియోజకవర్గం అంతర్ రాష్ట్ర సరిహద్దులో ఉన్నందున పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంపొందించేందుకు కృషి చేస్తామని ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. గడచిన ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాల వేడుకబడి ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయని ప్రజలకు మెరుగైన అభివృద్ధి సంక్షేమం సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యపడుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ర్యాలీకి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

మళ్లీ అభివృద్ధి పరుగులు తీయడం ఖాయం

- పేద వర్గాల సంక్షేమానికి పెద్దపీట
- నాలుగు రిజర్వు స్థానాలూ మావే
- టీడీపీ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్

ఎన్నికల ప్రచారంలో గంగాప్రసాద్



చంద్రబాబునాయుడును కలిసిన గంగా ప్రసాద్

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: 'ఆర్థిక సమస్యలు, పరిపాలనా విధానాల్లోని లోపాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కూటమి అధికారం చేపట్టిన రోజు నుంచే ఉపశమనం లభించబోతోంది. అత్యధిక స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయాన్ని కైవసం చేసుకోబోతున్నారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీయనుంది. పేద వర్గాలను సంక్షేమ పథకాలతో ఆదుకోబోతున్నాం."అని టీడీపీ సీనియర్ నాయకులు కొండేపాటి గంగాప్రసాద్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సూళ్లూరుపేటలో గంగాప్రసాద్ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు వైసీపీ పాలన పూర్తిగా నయవంచన చేసి అనేక మంది ప్రజలను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. "యువగళం' పేరిట నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి ప్రజలకు భరోసా కల్పించారని స్పష్టం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుల కలయికతో రాష్ట్రంలో పరిస్థితులు మారాయన్నారు. ఆ తరువాత బీజేపీ జత కట్టడంతో మరింత బలం పుంజుకొని కూటమి పీటం దక్కించుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఆ మేరకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందని వాఖ్యానించారు. తాము అధికారంలోకి రావడంతోనే అభివృద్ధి, సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలకు అందజేస్తామని పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో కీలకమైన నాలుగు నియోజకవర్గాలు గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, సత్యవేడు అభ్యర్థుల విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాలుగు రిజర్వుడు స్థానాల్లో విజయాన్ని కైవసం చేసుకోబోతున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతిమంగా ప్రజాభీష్టం మేరకు కూటమి అధికారం చేపట్టబోతోందని నొక్కి వక్కానించారు. ఆగిన చోట నుంచి అభివృద్ధి మొదలై పేద వర్గాలను ఉన్నత స్థాయికి తీసుకొచ్చేందుకు తమ కృషి ఖచ్చితంగా ఉంటుందన్నారు. పరిశ్రమల స్థాపన, ఉద్యోగ, ఉపాధి, వలసలు అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

అధర్మంపై ధర్మమే గెలుస్తుంది: పులివర్తి నాని

ప్రజాశక్తి-రామచంద్రాపురం: కొన్నిసార్లు ఆలస్యం అవ్వొచ్చు కానీ, అధర్మంపై ఎప్పుడు ధర్మమే గెలుస్తుందని టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని' కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుపతి రూరల్ మండలం, చిగురువాడ పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా టీడీపీ , జనసేన, బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ప్రజాసేవ చేయటం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకునే ఎమ్మెల్యే చేసేది మాత్రం వ్యాపారమని పులివర్తి నాని ఆరోపించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని గత రెండు సార్లు గెలుపొందిన చెవిరెడ్డి ఈ సారి బంగోలుకు మకాం మార్చాడని అన్నారు. ఈ సారి తనకు అవకాశం కల్పించి సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

న్యాయపోరాటం చేస్తున్నాం: సుధారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలకు మంచి పాలన అందించాలని, యువతకు ఉపాధి అవకాశాలు సమృద్ధిగా అందించాలని కుట్రపూరితమైన అధికార పార్టీతో న్యాయ పోరాటం చేస్తున్నామని టీడీపీ తెలుగు మహిళా నాయకురాలు పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం మంగళం గ్రామపంచాయతీ పద్మావతి నగర్ స్థానికులతో సమావేశం నిర్వహించారు. పులివర్తి నానిని గెలిపించేందుకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. వైసీపీ నుండి ఆకాష్, సునీతా రెడ్డి మరికొందరు సుధారెడ్డి సమక్షంలో కండువా కప్పుకొని టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మహేశ్వరి, ధర్మారెడ్డి, గోపి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-రామచంద్రాపురం(తిరుపతి రూరల్): రూరల్ మండలంలోని పేరూరు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. జనార్ధన్ కాలనీకి చెందిన రుద్ర, బాల, రవి, మాజీ వార్డ్ మెంబర్ గోవిందు, శంకర ఆచారి, సెల్వ ఆచారి, శ్రీలేఖ, మహా లక్ష్మి, సుశీలమ్మ, కావ్య, కీర్తి తదితరులు చేరారు. అదేవిధంగా రామచంద్రాపురం మండలం తిమ్మరాజు పల్లెకు చెందిన పలువురు టీడీపీలో చేరారు.

అబద్ధాలు చెప్పడంలో బాబు దిట్ట: రామ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-వెంకటగిరి: అబద్ధాలు చెప్పడం, ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడంలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దిట్ట అని వైసీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. అయిన నివాసంలోని ఎన్‌జేఆర్ భవన్‌లో విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గురువారం ఓ దినపత్రికలో టిడిపి ఓటర్లకు రూ.2వేల పంచడంలో ముందు ఉందని ప్రముఖంగా ప్రచురించారన్నారు. ఇదే నిజమైతే ఓటర్లకు డబ్బు పంపిణీ నేరంగా పరిగణించే ఎన్నికల కమిషన్ సుమోటోగా స్వీకరించి ఆ పార్టీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అబద్ధమైతే తప్పుడు కథనాలను వడ్డించే ఆ పత్రికపై చర్యలు చేపట్టాలన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీకి చెందిన పలువురు వైసీపీలో చేరారు. వైసీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన మోహిత్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానన్నారు. వైసీపీ విజయానికి సహకరించాలని కోరారు. వైసీపీలో చేరిన వారిలో మురళీ, శరత్ కుమార్, రాజేష్, చందు, కళ్యాణ్, సాయి, అఖిల్, తరుణ్, బాలాజీ, నరసింహా, రాజేష్, పవన్, వెంకటేష్, తులసి పలువురు ఉన్నారు.

ఇసి అనుమతిస్తే లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తాం

ప్రజాశక్తి - చక్రాయపేట ఎన్నికల కమిషన్ అను మతిస్తే 48 గంటల్లో వైఎస్సార్ ఆసరా, చేయూత, ఇబిసి నేస్తం వంటి పథకాల పెండింగ్‌లో ఉన్న డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయడానికి సిద్ధం గా ఉన్నామని కడప పార్లమెంటు స భ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి తెలి పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం ఆయన మండలంలోని సురభి గ్రామం నాగలగట్టుపల్లె, చక్రాయపేట, మహాదేవపల్లెల్లో రోడ్ షో నిర్వహించారు. వైసిపి మండల ఇన్‌ఛార్జి వైఎస్ కొండారెడ్డి, జడ్పిటిసి శివప్రసాద్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మాధవి బాలకృష్ణ, ఆయా గ్రామాల ఎంపీటీసీలు వేదమూర్తి, ఇందుకూరు లీలావతి, మోహన్ రెడ్డి, సర్పంచులు శ్రీనివాసులు, హర్షద్ బాషా, ఉరిమిండి శ్రీనివాసులు, డాక్టర్ కానాల రంజిత్ కుమార్ రెడ్డి, సాఫ్ట్వేర్ కానాల హర్షవర్ధన్‌రెడ్డి, దినేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వ హించారు. వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎస్‌వి సతీష్‌కుమార్ రెడ్డి, డాక్టర్ భయ్యారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు సురేష్‌కుమార్ రెడ్డి, శేషారెడ్డి, మాజీ మం డల అధ్యక్షుడు రుక్మాంగదరెడ్డి, జెసిఎస్ లోమడ రామాంజనేయరెడ్డి, సమన్వయకర్త ఓబుల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం

ఖాజీపేట : రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, వైసిపి నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బి.కొత్తపల్లి పంచాయతీలో గురువారం వైసిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాలగిరి అశ్వనీకుమార్‌రెడ్డి, ఖాజీపేట అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు పి.వి.రాఘవరెడ్డి, వైసిపి మండల శాఖ అధ్యక్షులు దుగ్గిరెడ్డి మురళి మోహన్‌రెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి జి.నాగిరెడ్డి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాత గెలుపు కోసం మనవడు ప్రచారం

చాపాడు : వైసిపి మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.రఘురామిరెడ్డి మనవడు (ఎస్.అశోక్‌కుమార్‌రెడ్డి కుమారుడు) సాకేత్‌రెడ్డి గురువారం సోమాపురం, మెర్రాయపల్లి గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయన్నారు. మళ్లీ రాబోయే రోజుల్లో పథకాలు అందాలంటే వైసిపిని ఆదరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మమయ్య, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయుల రెడ్డి, వైసిపి నాయకులు మహేశ్వర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా కొత్త వారికి అవకాశం కల్పించండి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా ప్రజలు కొత్త వారికి ఒకసారి అవకాశం కల్పించాలని జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి సురేష్‌బాబు కోరారు. గురువారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ 2014 నుండి 2019 మధ్య ప్రొద్దుటూరు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపిస్తే ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజి, యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్, టెక్స్‌టైల్ యూనివర్సిటీ, ప్రొద్దుటూరులో సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో మొక్కలు నాటడంతోపాటు స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, నాలుగు లైన్స్ రోడ్డు, మైనారిటీ, బిసిల సంక్షేమానికి కృషి చేస్తానని వివరించారు.

నిస్సార్‌కు లారీ ఓనర్స్ అసోసియేషన్ మద్దతు

మదనపల్లి : మదనపల్లె లారీ ఓనర్స్ అసోసి యేషన్ సభ్యులు స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్‌అహ్మద్‌ను కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికలలో వైసిపి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.సిఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జగన్‌పై విశ్వాసంతో వైసిపికి మద్దతు తెలిపినట్లు చెప్పారు. సమావేశంలో మదనపల్లి లారీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేను కుటుంబపాలనకు ఆస్కారమివ్వను: పులివర్తి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనకు ఎక్కడ ఆస్కారం ఇవ్వనని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హామీ ఇచ్చారు. గురువారం తిరుపతిలోని ఓ ప్రైవేటు హొటల్లో చంద్రగిరి కోసం తయారుచేసిన ప్రత్యేక మేనిఫెస్టోను విలేకరుల సమావేశంలో ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. 10 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, చంద్రగిరి మండలంలో మినీ ఐటి పార్క్ నెలకొల్పి 2,500 మందికి ప్రత్యక్షంగా, 3,500 మందికి పరోక్షంగా ఉపాధి, తిరుపతి రూరల్ మండలంలో మెడికల్, లైఫ్ సైన్సెస్ క్లస్టర్ తీసుకువచ్చి అధునాతన కారిడార్ నిర్మాణం, 1000మందికి ప్రత్యక్షంగా, 1500మందికి పరోక్షంగా ఉపాధి, రామచంద్రాపురం మండలంలో మెడికల్ పరికరాల తయారీ, వాటి అనుబంధ రంగాల పరిశ్రమను నెలకొల్పి 500మందికి ప్రత్యక్షంగా, 1000మందికి పరోక్షంగా ఉపాధి, పాకాల మండలంలో గార్మెంట్ పరిశ్రమను నెలకొల్పి 500మందికి ప్రత్యక్షంగా, 500మందికి పరోక్షంగా ఉపాధి, చిన్నగొట్టిగల్లు మండలంలో పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి 200మందికి ప్రత్యక్షంగా, 300మందికి పరోక్షంగా ఉపాధి, యర్రావారిపాళం (మం)లో తిరుచానూరు, తిరుమల, తలకోన(టీటీటీ) లను అనుసంధానం చేస్తూ టూరిజం ప్యాకేజ్ తీసుకొచ్చి, ఎకో థీమ్ పార్కుల నిర్మాణం, 500మందికి ప్రత్యక్షంగా 1000మందికి పరోక్షంగా ఉపాధి, 10వ తరగతి, ఇంటర్ చదివే విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశక తరగతులు నిర్వహించి, సన్మార్గంలో నడిపేందుకు తోడ్పాటు, యూత్ కాంప్లెక్స్ నిర్మించి కంప్యూటర్ సెంటర్, స్టడీ స్పేస్, లైబ్రరీ, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సముదాయాల నిర్మాణం, స్విమ్మింగ్, జిమ్ నిర్మించి యువతకు ఉచిత సభ్యత్వం ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 1900 వాలంటీర్లను ఎమ్మెల్యే రాజీనామా చేయించారు. ఎలక్షన్ లో డబ్బులు పంపిణీ కోసం, ఏజెంట్ లుగా వాలంటీర్లను వాడుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు 10వేల జీతం ఇస్తామని చెప్పడంతో వాళ్లను బలవంతంగా రాజీనామా చేయించారన్నారు. క్రికెట్ ముసుగులో మఠం భూములు కబ్జా చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రాష్ట్ర మీడియా టిడిపి కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

- ఆరాచక పాలనను సాగనంపండి
- డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి-రేణిగుంట:

శ్రీకాళహస్తి, చంద్రగిరి, తిరుపతి నియోజకవర్గాల్లో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పులివర్తి నాని, జంగాలపల్లి శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట మండలంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన అంతమొందించి తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ వెంకట నరసింహులు

ప్రజాశక్తి-సోమల:

ఎన్నికల నేపథ్యంలో సోమల ఎస్ఐ వెంకట నరసింహులు ఆధ్వర్యంలో పుంగనూరు–తిరుపతి మార్గంలోని వాహనాలను గురువారం సాయంత్రం తనిఖీ నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం నెల్లిమంద పంచాయతీ కమ్మపల్లి గ్రామంలో ఓటర్లకు నిర్భయంగా ఓటు వేయచ్చు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లిమందలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్

ఎన్‌డిఏ కూటమిని ఓడించండి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మతోన్మాద బిజెపి, జన సేన కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య పిలుపునిచ్చారు. గురువారం మండలంలో ఇండియా వేదికలో భాగంగా సిపిఎం నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిల, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాములును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు బ్యాలెట్ ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి ఎలా ఓటు వేయాలో చూపించారు. సిపిఎం సభ్యులు గండి సునీల్‌కుమార్, రెబ్బ నరసింహ, కార్యకర్తలు భాస్కర్, బిగ్‌బాస్, రాజశేఖర్, చిన్నప్ప, రాజమ్మ, హరి పాల్గొన్నారు.

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **CHITTEPU VENKATACHALAPATHI, S/o Late VENKATAIAH, Aged 45 years, Resident of D.No.7-100, NTR Colony, Venkatagiri, Munispality, Tirupathi District, A.P., Pin-524132,**

Name of political party : **INDEPENDENT**

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **122- VENKATAGIRI Assembly Constituency.**

I, **CHITTEPU VENKATA CHALAPATHI,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.NO.	Name of court	Case No. and date	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
3	JMFC Venkatagiri	Cr.No. 153/2023 of Venkatagiri P.S. Dated: 04.08.2023	The case is under investiga-tion and Charge sheet Not yet filed	**Under Section 143, 147, 149, 341, 427, 153a, 120b, 307,326 (B),290 r/w 34 IPC, Brief description of offence: - Law and order problem and restrained the complainant and poured petrol and try to lit fire them to intent to kill him.**

(B) Details about the cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- (CHITTEPU VENKATA CHALAPATHI)

MLA CONTESTING CANDIDATE , 122-VENKATAGIRI AC (AP)

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి రవాణా సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి రవాణా సౌకర్యం కల్పించాలని ఎస్టీయు నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్‌కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌టియు రాష్ట్రనేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆదివారం, సోమవారం జరగబోయే ఎన్నికల విధులలో పాల్గొనబోయే ఉపాధ్యాయులు, పోలింగ్ సిబ్బందికి తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి బస్సులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేయడానికి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఆ రోజు రాత్రి కూడా రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పోలింగ్ సిబ్బందిని ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని పలుసార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ కొంతమందికి విధులు కేటాయించారని, వారికి సంబంధిత రిటర్నింగ్ అధికారుల ద్వారా విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని, వారికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నందున ఉపాధ్యాయులకు ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్లను పోలింగ్ కేంద్రాల్లోనే ఇప్పించే ఏర్పాట్లు రిటర్నింగ్ అధికారుల ద్వారా చేయాలని కోరారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో రాష్ట్రంలోనే అధికంగా అభ్యర్థులు పోటీ చేస్తున్నందున పోలింగ్ నిర్వహణలో అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయించాలని కోరారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాణి, ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు కే.రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఏ.జగన్నాథం, కటారి మోహన్ రెడ్డి, దేవేంద్ర పెరిమిడి, పి.వాసు, చెంచురత్నం యాదవ్ పాల్గొన్నారు.

వైసిపి నుంచి తెలుగుదేశంలోకి చేరికలు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: నగరి మున్సిపాలిటీ తలారి వీధికు చెందిన యువత వైసీపీని వీడి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గాలి భానుప్రకాష్ వీరికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

గంగవరం: మండలానికి చెందిన పలువురు వైసిపి యువత ఆ పార్టీని వీడి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ మేరకు గంగవరం మండలం గండ్రాజుపల్లి పంచాయతీకి చెందిన భూపతి, లక్ష్మీనారాయణ, ఉల్లిగుంట గ్రామానికి చెందిన శివరాజులు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో రెడ్డిశేఖర్, శ్రీకాంత్, రామకష్ణ, వెంకటేష్, వెంకి ఉన్నారు. అలాగే ఎగువ వేమనపల్లికు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గణేష్ టిడిపిలో చేరగా మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తనయుడు ప్రసేన్ రెడ్డి టీడీపీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించారు.

టీడీపీలో చేరిన సంగవరం ప్రసాద్

శ్రీకాళహస్తి: తొట్టంబేడు మండలం చోడవరం గ్రామానికి చెందిన వైసీపీ నేత సంగవరం ప్రసాద్ గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో సంగవరం ప్రసాద్ టీడీపీలో చేరినట్లు ఈ సందర్భంగా ఆయన చెప్పారు. మాజీ ఎంపీటీసీ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రయ్య, మండల బీసీసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్, మునిరాజా, తాతయ్య, అశోక్, జనార్దన్ రెడ్డి, కాసరం మాధవయ్య, తదితరులు పాల్గొన్నారు.

Format C-1

(For Candidate to publish in news Papers, TV)

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **M.C.VIJAYANANDA REDDY, S/o, LATE M.A.CHINNABBA REDDY, #2-1251/4, NIKHILANAND APPARTEMENTS, NALANDA NAGAR, B.V.REDDY COLONY, CHITOOR**

Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY ELECTIONS (APLA -2024)**

Name of Constituency : **172-CHITTOOR**

I **M.C.VIJAYANANDA REDDY,** a candidate for the abovementioned election, declares for public information the following details about my pending criminal cases antecedents:

(A) Pending cases

S.NO.	Name of court	Case No. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Cr.No.82/2024	Charge sheet not yet filed.	Pending	U/s 188 r/w 34, 153(a) IPC, 125 RP Act 1951, Violation of Model Code of Conduct
2	C.C.No.307/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 307/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act, Illegal transport of red sandal
3	C.C.No.280/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 280/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
4	C.C.No.323/2017 on the file of Hon'ble JFMC, Puttur Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 323/2017	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
5	C.C.No.279/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to	C.C.No. 279/2015	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal

ఎలాంటి అసౌకర్యాలూ లేకుండా చూడాలి

తహశీల్దార్ నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

ప్రజాశక్తి- సోమల: ఈనెల 13వ తేదీ సోమవారం మండలంలో 38 పోలింగ్ కేంద్రాలలో జరగనున్న శాసనసభ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాల్సిన బాధ్యత బిఎల్వోలు, సచివాలయ కార్యదర్శులు, సెక్టోరియల్ ఆఫీసర్లదేనని తహశీల్దార్ నాగరాజు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు గదిలో 38 మంది బిఎల్వోలు, 15 మంది సచివాలయ ఉద్యోగులు, నలుగురు సెక్టోరియల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ప్రత్యేక ప్రతిభావంతులు వికలాంగుల కోసం 23 వీల్‌ఛైర్స్ సిద్ధంగా ఉంచుకోవాలని పోలింగ్ కేంద్రంలో ఫ్యాన్లు, లైట్లు సక్రమంగా ఉన్నాయని పరిశీలించాలన్నారు. అలాగే తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, నాడు- నేడు పనులు జరుగుతున్న పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద గులకరాళ్లు ఇటుక రాళ్లు, కర్రలు లాంటి వస్తువులు లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండే విధంగా చూడాలని, ఎన్నికల విధుల కోసం వచ్చే సిబ్బందికి భోజన వసతి కల్పించాలని షామియానాలు, బ్యారికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓటర్ స్లిప్పులు పూర్తిస్థాయిలో అందరికీ అందే విధంగా చూడాలని ఓటర్ లిస్టులో డబల్ ఎంట్రీలు మతి చెందిన వారు మరో ప్రాంతానికి తరలి వెళ్ళిన వారి వివరాలను సిద్ధంగా ఉంచుకొని పోలింగ్ అధికారులకు సహకరించాలని తెలియజేశారు. ఓటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 తర్వాత కూడా జరిగే పరిస్థితి ఉంటే పోలింగ్ కేంద్రాల వద్ద లైటింగ్ సౌకర్యాన్ని ఏర్పరిచేందుకు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో నారాయణ, వ్యవసాయ అధికారి సుధాకర్, ఎంఈఓ శివరత్నమ్మ, బిఎల్వోలు సచివాలయ సిబ్బంది సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలి

వైద్యాధికారి జయసింహ

గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి- సోమల: గర్భిణులు వైద్యుల సలహాలు సూచనలు తప్పనిసరిగా పాటించి తల్లిబిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జయసింహ అన్నారు. గురువారం పీఎం ఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా పలువురు గర్భవతులను ఆసుపత్రిలోని వైద్యులు పరీక్షించి సలహాలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవించే వరకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఎప్పటికప్పుడు వైద్యుల కలహాల మేరకు బిపి, షుగర్ రక్తపరీక్షలు చేయించుకొని రక్తం పెరిగేందుకు ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. 55 మంది గర్భవతులను పరీక్షించి వారిలో హైరిస్ ఉన్న 17మందిని ఇతర పెద్ద ఆసుపత్రులకు రెఫర్ చేసినట్టు తెలిపారు. వైద్యాధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'చంద్రబాబు గెలుపే లక్ష్యం'

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్:

నియోజకవర్గ టిడిపి అభ్యర్థులకు మద్దతుగా రిటైర్డ్ హెచ్ఎం పూల వెంకటరమణ ఎన్నికల ప్రచారంలో దూసుకువెళ్తున్నారు. సుమారు 35 రోజుల నుంచి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. గురువారం 64పెద్దూరు పంచాయతీ, సి.బండపల్లి, ఉర్లఓబునపల్లి, రెండుగంపల్లి, నడుమూరు, గోనుగూరు, శిలేపల్లి గ్రామపంచాయతీలో విస్తతంగా ప్రచారం చేసి చంద్రబాబు నాయుడుని అత్యధిక మెజార్టీలో గెలిపించడంతోపాటు టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లును కోరారు.

	Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)			
6	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
7	PRC No 23/2016 (Club Charge sheet is filed both in Crime no 35/2014 and Crime No 74/2014) Hon'ble III addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as PRC No 23/2016)	PRC No 23/2016)	Pending	Sec.379,353,307 IPC R/w 34 IPC and Sec.20(1) (C)II, III,IV and Sec.29 of A.P. Forest act, Sec.229 of wild life protection act, Sec.55 of Bio diversity act Illegal transport of red sandal
8	C.C.No.278/2015 on the file of Hon'ble IV addl., JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Re Numbered as CC NO.542/23)	CC NO. 542/23	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Illegal transport of red sandal
9	C.C.No.37/2016 on the file of Hon'ble III addl., JFMC, Chittoor. Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling- Tirupati (Not yet Re Numbered)	C.C.No. 37/2016	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Sec.30 of arms Act Illegal transport of red sandal
10	Hon'ble IV Addl., JFMC, Chittoor	C.C.No. 213/2016	Pending	Sec.34A of A.P. excise Act, Sec.487,420,120 B r/w 34 IPC, Supply of Spurious liquor during election
11	PRC No 75/2018, AJFCM Piler, Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of	PRC No 398/2023	Pending	Sec.379, 353 IPC and 20(1) (C) II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal

‘నీతి నిజాయితీకి మారు పేరు మా నాన్న’

ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

ప్రజాశక్తి- కార్వేటినగరం: నీతికి, నిజాయితీకీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి మారుపేరని ఆయన కుమార్తె, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కపాలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ లతబాలాజీ, సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కపాలక్ష్మి మాట్లాడుతూ ప్రజల సేవకోసమే మా నాన్న జీవితాన్ని అంకితం చేశారని, అదే బాటలో నేను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం సేవచేయడానికి సిద్దంగా ఉన్నాని తెలిపారు. కార్వేటినగరం మండలం తన పుట్టినిల్లు అయితే మెట్టినిల్లుగా వెదురుకుప్పం మండల ప్రజలు ఆరాధిస్తున్నారని గుర్తుచేశారు. అమాయక ప్రజలను మోసం చేసి ఎమ్మెల్యేగా గెలవాలని రౌడీ షీటర్లతో దౌర్జన్యాలతో ముందుకొస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి, ఎమ్మెల్యే అభ్యర్థి కపాలక్ష్మికి కార్యకర్తలు, నాయకులు గజమాలతో ఘనంగా స్వాగతించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయవర్మ, కేశవరెడ్డి, బండి జగదీష్ రెడ్డి, ధనంజయరెడ్డి, పట్నం ప్రభాకర్రెడ్డి, శేషాద్రి, శివప్రకాష్ మొదలియార్, గోపి, మోహనమ్మ, సుగుణ, సుమతి, గిరిజ, లడ్డు, ధనశేఖర్ వర్మ, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

‘పథకాలతో ప్రజల మన్ననలు పొందింది వైసిపి’

ప్రజాశక్తి-పెద్దపంజాణీ: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పథకాల అమలతో ప్రజల మన్నలు పొందిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. గురువారం మండలంలోని రాయలపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యన్.వెంకటేగౌడ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో ఆయన ప్రసంగిస్తూ ఓటేసే ముందు మీకు ఎవరి వల్ల మంచి జరిగిందోదో ఆలోచన చేసి, ఐదేళ్ల భవిష్యత్తు కోసం వైయస్ జగన్‌కు ఓటేస్తే.. పథకాలు కొనసాగుతాయని, ఇంటింటా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. బాబుకు ఓటేస్తే పథకాలు కొనసాగవని, 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దామని అన్నారు. మేనిఫెస్టోలోని 99శాతం హామీలను నెరవేర్చిన ప్రభుత్వం వైసిపి మాత్రమేనని, చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా ప్రజలు ఆలోచించాలన్నారు. 2014లో ఆయన చేసిన మోసాలు, రైతు రుణమాఫీ చేస్తానన్నాడు. చేశాడా? మళ్లీ ఇప్పుడు కొత్త కొత్త మోసాలతో ప్రజల్లోకి వస్తున్నారని ప్రజలు గమనించి మంచి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే, ఎంపీకి రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజా ఆమోదయోగ ప్రభుత్వాన్ని మద్దతు తెలపాలని చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ రెడ్డప్ప, ఆర్వీఎస్ బోస్, గణేష్ యాదవ్, పెద్దపంజాణి మండల పార్టీ కన్వీనర్ బాగారెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఎంపి, డిప్యూటి సిఎం

దళితులకు చేసిందేమీ లేదు..

ప్రజాశక్తి- పలమనేరు

తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమరనాథ రెడ్డిని, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపంచాలని దళిత సంఘాలు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లకు సంబంధించిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్వీర్యం చేశారని, గత ఐదేళ్లలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, కులవివక్షలపై జగన్ నోరు విప్పకపోవడం, ఖండించకపోవడం చూస్తుంటే ఆయన కనుసన్నల్లోనే ఇవన్నీ జరిగాయని అర్థమవుతోందన్నారు. జిల్లాలోని ఎంపి రెడ్డప్ప, డిప్యూటి సిఎం నారాయణస్వామిలు సైతం దళితులకు చేసిందేమీ లేదని, వారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అగ్రవర్ణాలకు ఊడిగం చేయడమే సరిపోయిందని ఆరోపించారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రంగవల్లి మునస్వామి, దళిత ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు కొమ్మెట్ట ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

	cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as PRC No 398/2023)			
12	C.C.No.822/2019 on the file of Hon'ble Spl. Mobile JFMC, Chittoor Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	C.C.No. 822/2019	Pending	Sec.379 IPC,29&32 A.P Forest Act r/w Sec.3 of Red sandal transit rules, Sec.29 of wild life protection act Illegal transport of red sandal
13	CC No 376/2017 AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Not yet Re Numbered)	CC No 376/2017	Pending	Sec.379, 353 IPC and 20(1) (C)II,III,IV and Sec.29 of AP Forest act Illegal transport of red sandal
14	CC No 354/2017 on the file of AJFCM, Piler Transferred to Judicial Magistrate of Ist class cum Special court for trail of cases relating to Red sanders smuggling-Tirupati (Re Numbered as CC No 439/23)	CC No 439/23	Pending	Sec.379, 353 IPC and 20(1)(C) II,III,IV and Sec.29 of AP Forest act, Illegal transport of red sandal

(B) Details about the cases of conviction for criminal offences

S.NO.	Name of court & date (s) of order (s)	Description of Offence (s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL
	NIL	NIL	NIL

*In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- (M.C.VIJAYANANDA REDDY)

172 – CHITTOOR ASSEMBLY CONSTITUENCY

పోలింగ్ కేంద్రాలు సెక్టోరియల్ అధికారులకు అప్పగించండి

టిడిపికి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి..!

ప్రజాశక్తి - రామకుప్పం: కుప్పం నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే టిడిపికి ఓటు వేసి చంద్ర బాబుని ముఖ్యమంత్రిని చేయాలని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ సీతాపతి, జిల్లా నేత నందారెడ్డి, వాణిజ్య విభాగ కార్యదర్శి సుబ్రీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రామకుప్పం, మిట్టపల్లి, బగళనత్తం, కొటారుగడ్డ, బిరుగుండ్లపల్లి తదితర గ్రామాల్లో టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గడిచిన ఐదు సంవత్సరాలలో వైసిపి పాలనలో దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, నిత్యవసర సరుకులు పెంపు తదితర వాటిని ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివద్ధిని, సంక్షేమాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో మునిరెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సుబ్రి, అవినాష్, మంజు, రమేష్‌రెడ్డి, నరసింహ, సాగర్,మంజునాథ్, రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు.

మటన్ మర్చంట్ యూనియన్ ప్రచారం

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు మటన్ మర్చంట్ యూనియన్ నాయకులు వైసీపీకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గురువాం పట్టణంలో మటన్ మర్చంట్స్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పుంగనూరు శాసనసభ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయానికి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. మంత్రి చేపట్టిన అభివద్ధిని ప్రజలకు వివరించారు. రాబోయే కాలంలో పుంగనూరు మరింత అభివద్ధి జరగాలంటే వీరిద్దరూ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అస్లాం మురాది, వైఎస్ఆర్సిపి దళిత నాయకుడు రాజా, కుమార్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నిస్వార్ధపరుడికి ఓటేయండి

స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలబరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనని గెలిపిస్తే నిజాయితీగా పనిచేస్తాననీ, నిస్వార్ధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని పేదేసిగారి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. సాధారణ ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ శ్రీనివాసులురెడ్డి గురువారం పట్టణంలో విస్తృత ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని, గత పాలకులు సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీలిచ్చారే కానీ, ఏనాడూ దృష్టి సారించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్కిట్‌కు పూర్వవైభవం తెస్తానన్నారు. ఏరియా ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆస్పత్రిగా తీర్చిదిద్ది పేదలకు ఇక్కడే మెరుగైన వైద్యం అందేలా చేస్తానన్నారు. మన్నవరంతో పాటు కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి స్థానికులకు 60 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్లో ఉన్న ఎస్ఎస్ కెనాల్, మల్లెమడుగు, చెల్లూరు డ్యామ్లను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగునీరందేలా చేస్తానని స్పష్టం చేశారు. యువత క్రీడల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహించేలా విరివిగా క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తామని చెప్పారు. ఈ నెల 13న బ్యాట్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. భాస్కర్ రాజు, రామకష్ణారెడ్డి, చంగల్ రాయలు, అనిల్ కుమార్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి- చిత్తూరు డెస్క్: మృతి చెందిన సిఆర్‌పి సుధాకర్ కుటుంబానికి మండల ఉపాధ్యాయులు ఆర్థిక సహాయం అందించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. సిఆర్‌పి సుధాకర్ కుమార్తె పలమనేరు మధర్ థెరిసా కళాశాలలో ఎంసీఏ విద్యకు అయ్యే ఖర్చు నిమిత్తం కళాశాల ఫీజు రూ. 75వేలు చెల్లించినట్టు తెలిపారు. ఉపాధ్యాయుల లక్ష్మీపతి, జగదీష్, సిఆర్‌పి విశనాథ్, కష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మే 13న పోలింగ్ నిర్వహణకు కేటాయించిన అన్ని పాఠశాలలను సెక్టోరల్ అధికారికి ఈనెల 10వ తేదీ లోపు అప్పగించాలని ఎంఈఓలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలతో పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజు సమీపిస్తు న్నందున జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన అన్ని పాఠశాలలను శుభ్రం చేసి పోలింగ్ నిర్వహణకు అవసరమైన విద్యుత్తు, టాయిలెట్స్, ఫర్నిచర్, త్రాగునీటి వసతి తదితర సౌకర్యాలు అన్నింటిని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో సెక్టోరల్ అధికారులకు ఈనెల 10వ తేదీలోపు అందించాలని తెలిపారు. పాఠశాలలో కాకుండా ప్రభుత్వ భవనాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ సెక్రటరీలు మౌలిక వసతులను కల్పించాలని వీరు సంబంధిత సెక్టోరల్ అధికారికి 10వ తేదీ లోపు అప్పగించాలన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా అవసరమైన ఫర్నిచర్‌ను హైస్కూల్ నుంచి తెప్పించి ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 12,13వ తేదీలలో అనగా ఆదివారం, సోమవారాలలో పాఠశాల వాచ్‌మెన్‌లు, ఆయాలు అందుబాటులో ఉండాలన్నారు. ఒక పోలింగ్ కేంద్రం కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఒకే పాఠశాల ప్రాంగణంలో ఉన్నట్లయితే మైకును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పోలింగ్ నిర్వహణకు పక్కాగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత ఆర్ఓ ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. పంచాయతీ రాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

'ముందస్తు అనుమతి తీసుకోవాలి'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 12,13వ తేదీలలో పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు పత్రికల్లో వేసే ప్రకటనల నిమిత్తం పోటీ చేసే అభ్యర్థులు రెండు రోజులు ముందుగా ఎంసీఎంసీ ధవీకరణ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికల యాజమాన్యాలు కూడా సదరు ఎంసీఎంసీ ధ్రువీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికల్లో రాజకీయపార్టీల అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించురాదని పోటీ చేసే అభ్యర్థి, పార్టీ తరపున వేరొక సంస్థ లేదా వేరే వ్యక్తి ఇచ్చే వాటికి కూడా ఇది వర్తిస్తుందని ప్రకటనలో తెలిపారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)
Name and address of candidate : **CH. PUNYAMURTHY S/o Late C. SUBRAMANAYAM Aged 50 years, resident of D.No.23-8-112, Royal Nagar, Near Canara Bank, Tirupati, Tirupati District, ANDRA PRADESH.**
Name of political party: **United Republican Party of India**
Name of Election : **ELECTION TO THE HOUSE OF THE PEOPLE (LOKSABHA) General Election to House of the People (Lok Sabha) - 2024**
*Name of Constituency: **23- (SC)TIRUPATI PARLIAMENTARY CONSTITUENCY**
I, **CH. PUNYAMURTHY**(Name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A)Pending Criminal cases

Sl. No.	Name of the Court	Case No.and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1)	Civil Judge (Junior Division), Pakala.	C.C.No. 111/2018,	Under Trail	Sec. 138 of Negotiable instrument Act, 1881
2)	2nd Additional Civil Judge (Junior Division), Tirupati	STC.No. 1625/2022	Under Trail	Sec. 138 R/W 142 of Negotiable instrument Act, 1881
3)	Vth Additional District Judge Tirupati.	CRLA No.119/ 2022	Appeal is pending	Sec. 138 of Negotiable instrument Act, 1881

(B) Details about cases of conviction for Criminal Offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of office(s) & punishment imposed	Maximum Punishment Imposed
1)	VIth Additional District Judicial Magistrate Junior Tirupati 04-08-2022	Cheque Bounce case Conviction for Period of one year and also to pay compensation Rs. 4,50,000/-	One Year

Sd/- CH. PUNYAMURTHY
23-(SC)TIRUPATI PARLIAMENTARY Constituency

ఎన్నికలు కాస్ట్లీ గురూ..

ఓటుకు పెరిగిన రేటు

రూ.2 నుంచి 3 వేలు ఓటర్లకు ఎర

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని.. దాన్ని అమ్మకోకూడదని.. తప్పకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఊరూ వాడ ప్రచారం చేస్తున్నాయి. మరో వైపు ఎన్నికలు దగ్గరపడటంతో ఓటు విలువ అమాంతంగా పెరిగిపోతుంది. ఓ విధంగా చెప్పాలంటే మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరల్లోగా ఓటు ధర కూడా పెరిగిపోతోంది. ఎన్నికల్లో గెలుపే ప్రధానంగా మారిపోవడంతో అభ్యర్థులు ఖర్చు పెట్టడానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఇతరత్రా ఎన్ని ఖర్చులున్నా ప్రతి పార్టీ పరిస్థితి నియోజవర్గం పోటీ తీవ్రతను బట్టి నిర్దిష్ట సంఖ్యలో ఓట్ల కొనుగోలుకు కొంత బడ్జెట్ కేటాయిస్తున్నాయి.

ఎస్సీ, ఎస్టీలు, బలహీనవర్గాలు, మైనార్టీలు అలాగే ఆర్థికంగా బలహీనమైన అభ్యర్థులున్న చోట్ల ఆయా పార్టీలు తక్కువగా వెచ్చిస్తుండగా ఆర్థికంగా బలమైన అభ్యర్థులున్న చోట్ల విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. మొత్తానికి ప్రధాన పార్టీల నాయకులు గెలుపు కోసం ఓటుకు ఎంత విలువ చెల్లించడానికైనా వెనుకాడటం లేదు. గత ఎన్నికల్లో చిత్తూరులో వైసిపి నుంచి పోటీ చేసిన అభ్యర్థి ఓటుకు రూ.2 వేలు పంపిణీ చేస్తే టిడిపి రూ.1000 పంపిణీ చేసింది. ఇదే తరహాల్లో జిల్లాలో గత ఎన్నికల్లో రూ.1000 నుండీ రూ.2000 ఒక్కో ఓటుకు పంపిణీ చేశారు.

2024 ఎన్నికలు అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం, అసెంబ్లీ, పార్లమెంట్ ఓ అభ్యర్థి రెండేసి ఓట్లు వేయాల్సి రావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటుకు రెండు వేల నుండీ మూడు వేల వరకు పంపిణీ చేసేందుకు డబ్బులు సిద్ధం చేసుకున్నాయి. ఈనెల 5వతేదీ నుండీ ఓటర్లకు డబ్బులు పంపిణీ ప్రారంభించారు. ప్రతిరోజూ రాత్రి 11 గంటల తరువాత వీధిలోని 50 మంది ఓటర్లను ఓ చోటకు చేర్చి డబ్బులు పంపిణీ చేస్తున్నారు.

చిత్తూరులో పెరిగిన గిరాకీ...

చిత్తూరు నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నుండీ పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆర్థికంగా బలమైన అభ్యర్థులు. తెలుగుదేశం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్న గురజాల జగన్మోహన్, ఎంపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావులను తెలుగుదేశం పార్టీ ఆర్థికంగా బలమైన అభ్యర్థులను ఎంపిక చేసి ఎన్నికల బరిలో నిలిపింది. ఇక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి స్థానికంగా రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు ఇతరత్రా వ్యాపారాల్లో కోట్లు గడించిన వ్యక్తి. ఇక ఎంపి రెడ్డప్ప విషయానికి వస్తే మనకు తెలిసిందే.... ఆర్థికంగా బలమైన వ్యక్తి కాకపోవడంతో అయా నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులే ఎన్నికల ఖర్చులు, ఓటర్లకు డబ్బులు పంపిణీ చూసుకుంటున్నారు. ఇక ఓటు విషయానికి వస్తే అధికార వైసిపి ఓటుకు ఎంత డబ్బులిస్తే అంతకు ఏమాత్రం తగ్గకుండా ఇచ్చేందుకు ప్రణాళికలు డబ్బులు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే ప్రాంతాల వారీగా యంత్రాన్ని సిద్ధం చేశారు. ఈ నెల మొదటి వారం నుంచి ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి ఏరియాల వారిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేయించారు. ప్రాంతాల వారీగా డబ్బుల పంపిణీకి నమ్మకమైన వ్యక్తులను ఎంపిక చేసి రహస్య ప్రదేశాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఓటర్లకు పంచెందుకు డబ్బులు దాచి ఉంచారు. రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనాల్లో డబ్బులు పంపిణీ చేస్తున్నారు. చిత్తూరు నియోజకవర్గంలో నెలకొన్న పోటీ నేపథ్యంలో ఓటుకు రెండు వేల నుండీ మూడు వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇరు పార్టీలో కొన్ని ప్రాంతాల్లో ఈ మేరకు ఓటర్లకు నగదు పంపిణీ చేసినట్లు తెలుస్తోంది.

'మాజీ సిఎంలు మా ప్రాంతంపై కక్ష కట్టారు'

ప్రజాశక్తి- పుంగనూరు

మాజీ ముఖ్య మంత్రులు అయిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు నియోజకవర్గంపై కక్ష కట్టారని, నేడు కల్లబొల్లి మాటలు చెబితే ఎవరూ నమ్మరని ముడా చైర్మన్ ఎన్.వెంకట్ రెడ్డి యాదవ్ అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పుంగనూరు మండలంలోని భీమగానిపల్లి పంచాయతీలో విస్తతంగా పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఇద్దరు మాజీ ముఖ్యమంత్రి వారు పదవుల్లో ఉన్నప్పుడు పుంగనూరు నియోజకవర్గం అభివద్ధి చేశారా.. నిధులు ఏమైనా కేటాయించారా చెప్పాలన్నారు. పుంగనూరుపై కక్షగట్టి అభివద్ధిని అడ్డుకొని ఈరోజు పుంగనూరు బహిరంగ సభలో ఉత్తర కుమారులు మాటలు చెబితే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రామచంద్రారెడ్డి దౌర్జన్యం చేశారని చెప్తున్నారని, ఎక్కడ ఎవరు పైన దౌర్జన్యం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పుంగనూరు ఐటి హబ్ టవర్ ఏర్పాటు చేస్తామని చెప్పిన మాటలు ఐటీ ఉద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి గల్లంతు కావడం తథ్యమని జోష్యం చెప్పారు. మాజీ సీఎంగా ఉండి ఇలాంటి అర్ధరహిత ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళుతూ కరపత్రాలు అందజేసి వైసిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పి వెంకట మిథున్ రెడ్డి, పుంగనూరు శాసనసభ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డికి గెలిపించాలని ఓటర్లు అభ్యర్థించారు. వైసిపి నాయకులు హేమంత్ కుమార్, రమణ, సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

ఆనగంటి హరికృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండలంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుమ్మడి కుతూహలమ్మ తనయుడు ఆనగంటి హరికష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనగంటి హరికృష్ణను సాము, కొత్తపల్లి మిట్ట యువత సన్మానించారు. గురువారం మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ బసవిరెడ్డిపల్లి, బోడి దేవరపల్లి, కొటార్లపల్లి గ్రామాలలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కపాలక్ష్మిని, చిత్తూరు ఎంపీ రెడ్డప్పను గెలిపించాలని స్థానిక సర్పంచ్ డివి డిల్లయ్య, విజయబాబు, కో ఆప్షన్ నెంబర్ యేసు రత్నం, గోవింద రెడ్డి, కోటిరెడ్డి బాబు, రిటైర్డ్ టీచర్ దొరస్వామి ఎన్నికల ప్రచారం చేశారు.

వైసిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి- గంగవరం: మండలంలోని కల్లుపల్లి పంచాయతీలో గురువారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో తమకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో కల్లుపల్లి పంచాయతీకి అనేక అభివద్ధి కార్యక్రమాలు చేపట్టి కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రతి ఒక్కరికి సహకరించానని, ఈసారి ఎన్నికల్లో కూడా తమను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలకృష్ణ పాల్గొన్నారు.

60 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నగరపాలక సంస్థ కమిషనర్, ఏఆర్ఓ డాక్టర్ జె.అరుణతో కలసి పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్ని ఏర్పాట్లకు సంబంధించి బియల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఏర్పాట్లను 12వ తేదీ సాయంత్రానికి కల్లా పూర్తి చేయాలని బియల్ఓలను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్‌డెస్క్, పిఏ సిస్టం, బ్యారికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 60 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, వెబ్ కాస్టింగ్‌కు సంబంధించి బియల్ఓలకి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. బియల్ఓలు మళ్ళీ ఒక్కసారి మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలన్నారు. పోలింగ్ రోజు నాటికి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేశారని, ఓటర్ స్లిప్పులు తమకు చేరలేదని ఎవ్వరైనా తమ దష్టి తెస్తే సంబంధిత బియల్ఓపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 11 తేదీ నుంచి పోలింగ్ కేంద్ర పరిధిలో ఓటర్లుకు ఓటుహక్కు వినియోగంపై టామ్‌టామ్ లేదా మైక్ ద్వారా 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును ఉపయోగించుకోవచ్చునని అవగాహన కలిగించి ఓటింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్స్ లోపల ఓటర్లు తప్ప ఎవ్వరు ఉండకూడదని తెలిపారు. ఏఆర్ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డి, విజయలక్ష్మి, రూట్ ఆఫీసర్లు, 226 మంది బియల్ఓలు పాల్గొన్నారు.

వైసీపీలోకి మాజీ సర్పంచ్

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు

మండలంలోని అంబోదరపల్లి టిడిపి మాజీ సర్పంచ్ మోసెస్ తన అనుచరులతో కలసి వైసిపి మండల కన్వీనర్ పూర్ణచంద్రా రెడ్డి, మండల రైతు అధ్యక్షులు బలరాంరెడ్డి ఆధ్వర్యంలో వైసిపీలో చేరారు. టిడిపి మాజీ సర్పంచ్ మోసెస్ ను సింగల్ విండో అధ్యక్షులు వేల్కూరు బాబురెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కపాలక్ష్మి, చిత్తూరు ఎంపీ రెడ్డప్ప విజయానికి కషి చేస్తామని అన్నారు. రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు ఏకాంబరం, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ గేటు పుత్తూరు 3, 4, 5, 6, 7, 8 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం నగరి నియోజకవర్గ అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎలుమలై అమ్ములు, డిజి ధనపాల్, డిఎస్ గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ ఇంటింటికీ వెళ్లి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధితో పాటు నియోజకవర్గ జరగాలంటే టిడిపిని గెలిపించుకోవాలని కోరారు. ముస్లిం నాయకులు హమీద్ బాష, బాబురావు గౌడ, మోహన, నాగరత్నం పాల్గొన్నారు.



విస్తృతంగా ఇండియా కూటమి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- సత్యవేడు: మండలంలోని దాసుకుప్పం, కొత్తకుప్పం, పేరడం, సిరణం బుదూర్, మధనంబేడు, రాజులకండ్రిక గ్రామాలలో కాంగ్రెస్, సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సత్యవేడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురువం బాబు మాట్లాడుతూ దేశానికి, రాష్ట్రానికి మోడీ ఏం మేలు చేశాడని, ప్రత్యక్షంగా ఉమ్మడి టిడిపి, జనసేన కూటమి, పరోక్షంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జతకట్టారని అన్నారు. దేశవ్యాప్తంగా మోడీ మతతత్వాన్ని, పెట్టుబడిదారులకు మేలు చేకూర్చే విధానాలను ఎండగడుతూ నియోజకవర్గంలో ఇండియా కూటమి ఐక్యవేదికగా పోరాడుతున్న కాంగ్రెస్, సిపిఎం పార్టీలను ఆదరించాలన్నారు. సత్యవేడు నియోజకవర్గ సిపిఎం ఇనఛార్జి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దేశంలో మోడీ నియంతత్వ పాలన సాగిందని, దేశ అభివద్ధిని పక్కనపెట్టి మతతత్వాన్ని రెచ్చగెడుతూ ప్రశ్నించిన వారిని జైల్లో పెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మికుల చట్టాల విలీనం వంటి విధానాలతో రాజ్యాంగ హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న దేశద్రోహి నరేంద్ర మోడీని గద్దె దింపాలన్నారు. కనుక ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలగురువం బాబును, తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్‌కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు రెడ్డి, వేల్ రెడ్డి, రాజా, ముని, బాలగురవం సుజాత, సిపిఎం నాయకులు మెలుగు రమేష్, మురళి, నాగలాపురం నాగరాజు, రామలింగం మురగేషన్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

పాలిసెట్‌లో శ్రీ శివాని విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: పాలిసెట్ –2024 ఫలితాల్లో గూడూరు పట్టణానికి చెందిన శ్రీ శివాని స్టడీసర్కిల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలిసెట్ ఫలితాల్లో శ్రీ శివాని కోచింగ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మహీన్ (111) మార్కులు, శివ సుజిత్ (91) , హర్షిత్ (78), కుషాల్ వర్ధన్ (77), శ్రావ్య ప్రియ (75) మార్కులు సాధించారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, కమలాకర్, ముని రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: నగరి నియోజవర్గంలోని నగరి మున్సిపాలిటీ కెవిపిఆర్ పేట చెందిన వైఎస్ఆర్పిపి నాయకులు కుప్పస్వామి, కుమారేశన్, ఎల్లప్పన్, లోకనాధన్, అన్నదొరై, వినాయకం, పాండు, రంగనాధన్, ముత్తు, అచ్యుధన్, రామకోటి, మురగన్, జ్యోతి, ధయాలన్ గురువారం కాంగ్రెస్ పార్టీలోకి ఇండియా కూటమి ఉమ్మడి నగరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి సమక్షంలో భారీగా చేరారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్.బాబు, పీసీసీ సభ్యులు నటరాజ మొదలియార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఢిల్లీ, డీసీసీ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి, దేసయ్య, చిరంజీవిరెడ్డి, నాగేశ్వరరావు, అల్లా పిచ్చి, సుధాకర్ రాజు, కుమార్, రజిని దేసప్పన్, కేశవులు, సుధాకర్ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎస్‌వి సెట్)లో ఏర్పాటు చేసే రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాల వద్ద బ్యారికెటింగ్ పటిష్టంగా చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు అధికారులు ఆదేశించారు. సాధారణ ఎన్నికల 2024లో భాగంగా ఎస్‌వి సెట్‌లో ఏర్పాటు చేస్తున్న రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్‌ను గురువారం రాత్రి చిత్తూరు రెవెన్యూ డివిజన్ అధికారి, పూతలపట్టు అసెంబ్లీ నియోజకవరం రిటర్నింగ్ అధికారి జి.చిన్నయ్య, ఏఆర్‌ఓలు డాక్టర్ జె.అరుణ, శ్రీనివాసులు రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12న పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్లు స్ట్రాంగ్ రూమ్స్ కౌంటింగ్ హాల్స్ వద్ద పటిష్టంగా బ్యారికెటింగ్ చేయాలని, వాహనాలకు అవసరమైన పార్కింగ్ స్థలంను సిద్ధం చేయాలని సంబందితా అధికారులను ఆదేశించారు. జెసి వెంట ఎస్ఈఆర్‌బి, సర్వేయర్లు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

సరుకుల కోసం

బారులు తీరిన కార్డుదారులు

సరుకుల కోసం క్యూలో నిలుచున్న కార్డుదారులు

ప్రజాశక్తి- సోమల: చౌక దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకుల కోసం కార్డుదారులు బారులు తీరి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. చౌక దుకాణాల సరుకుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా ఇంటింటికీ నిత్యావసర సరుకులు సరఫరా చేయాల్సి ఉంది. అయితే డీలర్లు ఒక ప్రాంతంలో వాహనాన్ని నిలిపి ఆ ప్రాంత పరిధిలోని వారికి ఒకేచోట నిత్యావసర సరుకులు ఇస్తున్నారు. ఈ కారణంగా అందరూ నిత్యావసర సరుకుల కోసం క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొన్ని కార్డుదారులకు బియ్యం, చక్కెర, రాగి పిండి ఇచ్చిన తరువాత స్టాకు అయిపోయిందని మళ్లీ తీసుకువస్తామని చెబుతుండడంతో క్యూ చివర వరకు నిలబడ్డ వారికి నిరాశే మిగులుతోంది. కార్డుదారులు అందరికీ నిత్యావసర సరుకులు అందే వరకు పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అక్రమ మద్యం, నగదు పంపిణీపై నిఘా: కలెక్టర్

వీడియో కాన్ఫరెన్స్‌లో చిత్తూరు కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పోలింగ్ రోజు దగ్గర పడుతున్న నేపథ్యంలో అక్రమ మద్యం, నగదు పంపిణీపై మరింత కట్టుదిట్టంగా నిఘా వ్యవస్థ పనిచేయాలని చిత్తూరు పూతలపట్టు పలమనేరు కుప్పం సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో చిత్తూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం, పోలీస్ అబ్జర్వర్ అరవిందసాల్వే వ్యయపరిశీలకులు రోహన్ ఠాగూర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ ఏడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు షాదిక్ ఆలం మాట్లాడుతూ.. పోలింగ్ రోజు దగ్గర పడుతున్నందున అక్రమ మద్యం, నగదు పంపిణీ పై నిఘాను పెంచాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ రోజున ఏజెంట్ సమక్షంలో మాక్‌పోల్‌ను నిర్వహించాలన్నారు.

'13న పోలింగ్ నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధంకండి'

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఘట్టం మే 13న పోలింగ్ నిర్వహణ అని పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షన్మోహన్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో పోలింగ్ నిర్వహణకు తగు ముందస్తు ప్రణాళికతో పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. పోలింగ్ సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. రిసెప్షన్ కౌంటర్‌లో చెక్‌లిస్ట్ మేరకు పోలింగ్‌కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయాలని తెలిపారు. బిఎల్‌ఓలకు ఈనెల 11న వెబ్ కెమెరాలు నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని తెలిపారు. నియోజకవర్గాలకు కేటాయింపబడ్డ ఈవీఎం టెక్నీషియన్లు అందరిని అందుబాటులో ఉంచుకొని ఈవీఎంల నిర్వహణలో సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వెంటనే స్పందించాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌పరిధిలో ఓటరు సమాచార కేంద్రంను ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 12న నియోజకవర్గం పరిధిలో రిసెప్షన్ కేంద్రంలో అవసరమైన కౌంటర్ల నిర్వహణకు కేటాయించి సిబ్బందికి తగుశిక్షణ ఇవ్వాలని తెలిపారు. పోలింగ్ విధుల నిమిత్తం వచ్చే సిబ్బందికి అవసరమైన భోజనం ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. పోలీస్ పరిశీలకులు అరవింద సాల్వే మాట్లాడుతూ.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యయ పరిశీలకులు రోహన్ ఠాగూర్ మాట్లాడుతూ బార్డర్ చెక్ పోస్ట్‌లలో ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బందాలు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఆర్‌ఓలు మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకట శివ, చిన్నయ్య, వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి జావా యెజ్డి మోటార్ సైకిల్స్

మెగా సర్వీస్ క్యాంప్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: జావా యెజ్డీ మోటర్ సైకిల్స్ మెగా సర్వీస్ క్యాంప్‌ను ఈ నెల 10, 11 తేదీల్లో తిరుపతిలో నిర్వహించినట్లు ఆ సంస్థ పిఆర్వో గురువారం ప్రకటన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి తీసుకువస్తోంది. ఈ కార్యక్రమం తిరుపతిలో మే 10 నుండి 11వ తేదీ వరకు జరుగుతుంది. దీని ద్వారా ఈ ప్రాంతంలోని 2019, 2020 మోడల్‌ల జావా మోటర్ సైకిల్ యజమానులకు ప్రత్యేకంగా సేవలను అందించనున్నారు. రేణిగుంట రోడ్‌లోని నారాయణాద్రి హాస్పిటల్‌కి ఎదురుగా తిరుపతి సబ్‌రీసన్ వద్ద జోస్ మోటోలో జరిగే క్యాంపులో మోటర్ సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన ఆరోగ్య తనిఖీకి, ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు అని, ఈఅవకాశాన్ని వినియోగదాల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.